విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్
గుంటూరు, పల్నాడు

బుధవారం 16 అక్టోబరు 2024 8 పేజీలు

దశల వారీగా రోడ్లు, డ్రైన్ల అభివృద్ధి

తాళ్ళపాలెం బీచ్ వద్ద ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో రింగ్‌రోడ్డు నిర్మాణానికి మంత్రి కొల్లు రవీంద్ర శంకుస్థాపన

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : బందరు మండలం తాళ్ళపాలెం పంచాయితీ తాళ్ళపాలెం బీచ్ వద్ద మంగళవారం మంత్రి కొల్లు రవీంద్ర ఉపాది హామీ పథకం కింద రూ.38 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సీసీ అప్రోచ్ రోడ్డు (రింగ్ రోడ్) నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. బందరు నియోజక వర్గంలో 30 కోట్లతో దశలవారీగా అన్ని రోడ్లు, డ్రైన్లు అభివృద్ధి చేస్తామని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎన్ఆర్ఈజీఎస్ క్రింద రాష్ట్రంలో 4,500 కోట్ల రూపాయలతో పనులు చేపట్టడానికి శ్రీకారం చుట్టారన్నారు. గత ఆగస్టు నెల 23వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా గ్రామసభలు నిర్వహించిన సందర్భంలో ఆయా గ్రామ పంచాయతీల్లో మిగతా 2 లో ...

రూ.13.73 కోట్లతో అభివృద్ధి పనులు

గుంటూరు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మీ

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: పల్లె పండుగ-గ్రామ పంచాయితీ వారోత్సవాలలో భాగంగా జిల్లాలో రూ. 13.73 కోట్ల నిధులతో 160 అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మీ తెలిపారు. మంగళవారం చేబ్రోలు మండలం శేకూరు గ్రామంలో నిర్వహించిన 'పల్లె పండుగ-గామ పంచాయితీ వారోత్సవాలు' కార్యక్రమంలో కలెక్టర్ నాగలక్ష్మీ, పొన్నూరు శాసన సభ్యులు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్, తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహాతో కలసి పాల్గొన్నారు. మొదట సీసీ రోడ్డు పనులకు సంబంధించి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం జరిగిన సభా కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ అక్టోబర్ 14వ తేది నుండి 20వ తేది వరకు మిగతా 2 లో ...

మున్సిపల్ కార్మికులకు కనీస వేతన చట్టం అమలు చేయాలి-4లో..

వైన్ షాప్‌కి అనుమతిపై రోడ్డెక్కారు!

రొడ్డెక్కి ప్లకార్డులతో నిరసన

విశాలాంధ్ర-తాడేపల్లి: తాడేపల్లి బైపాస్ రోడ్డు అమరావతి ఐకాన్ ఎదురు వైన్ షాపుకు పర్మిషన్ ఇచ్చారు. కానీ అక్కడే ప్రజలు మహిళలు జనావాసాల్లో వైన్ షాపులు పెట్టవద్దంటూ అక్కడ ప్రజలు ప్లేకార్డ్స్‌తో నిరసన తెలిపారు. నివాసాల మధ్య మద్యం షాపు ఎత్తివేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. జనావాసాల మధ్య,ఉన్న ప్రాంతంలో మద్యం షాపు కు ప్రభుత్వం పర్మిషన్ ఇవ్వడం పట్ల ఆ ప్రాంత ప్రజలు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం తక్షణమే మిగతా 2 లో ...

ప్రొఫెసర్ సాయిబాబాది సర్కారు హత్యే-2

మహిళా కానిస్టేబుల్ ఆత్మహత్యాయత్నం!

వివరాలు 2 లో ...

ముఠా కార్మికుల సమస్యల పరిష్కారానికి సైదులు పోరాటాలు

ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి రావుల అంజిబాబు

విశాలాంధ్ర-నరసరావుపేట : సివిల్ సప్లై ముఠా కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు పోరాటాలు చేసిన సివిల్ సప్లై కార్పొరేషన్ హమాలీ ముఠా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ నాయకులు, ఏఐటీయూసీ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ సైదులు మృతి కార్మిక లోకానికి తీరని లోటుని ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి రావుల అంజిబాబు, జిల్లా కార్యదర్శి కాసా రాంబాబులు అన్నారు. అనారోగ్యంతో మంగళవారం మృతి చెందిన షేక్ సైదులు మృతదేహాన్ని ఏఐటియూసీ నాయకులు, మిగతా 2 లో ...

కృష్ణమ్మ ఒడ్డున డ్రోన్ షో

- రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులతో కలిసి ఏర్పాట్లపై కలెక్టర్ సృజన కసరత్తు

విశాలాంధ్ర-విజయవాడ: ఈ నెల 22వ తేదీన కృష్ణానది తీరంలో నిర్వహించే భారీస్థాయి డ్రోన్‌షోకు చేయాల్సిన ఏర్పాట్లపై రాష్ట్ర పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ కార్యదర్శి ఎస్.సురేష్ కుమార్, జిల్లా కలెక్టర్ డా. జి.సృజన.. వివిధ శాఖల అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఆంధ్రప్రదేశ్‌ను డ్రోన్ క్యాపిటల్‌గా తీర్చిదిద్దే క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 22, 23 తేదీల్లో అత్యంత ప్రతిష్టాత్మకంగా అమరావతి డ్రోన్ సమ్మిట్-2024ను నిర్వహించనుంది. ఈ నేపథ్యంలో ఈ నెల 22వ తేదీ సాయంత్రం కృష్ణమ్మ ఒడ్డున డ్రోన్‌షోతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు జరగనున్నాయి. వీటికి మిగతా 2 లో ...

(మొదటి పేజీ తరువాయి)

దశల వారీగా రోడ్లు, డ్రైన్ల అభివృద్ధి

అవసరమైన పనులు గుర్తించినట్లు తెలిపారు. పవన్ కళ్యాణ్ ఈ పనులను జిల్లాలో మొదట కంకిపాడులోప్రారంభించారని, వచ్చే సంక్రాంతి లోగా పూర్తి చేయాలనే లక్ష్యంతో ఉన్నట్లు తెలిపారు. బందరు నియోజకవర్గ పరిధిలో రూ.30కోట్లతో అన్ని రోడ్లు, డ్రైన్లు అభివృద్ధి చేయడం జరుగుతుందని, గ్రామాల్లో ప్రతి ఇంటికి కుళాయి, డ్రైను, రోడ్డు కనెక్టివిటీ ఏర్పాటు చేయడమే తమ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బండి రామకృష్ణ గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, ఏఎంసి మాజీ చైర్మన్ గోపు సత్యన్నారాయణ, మాజీ ఎంపిపి కాగిత వెంకటేశ్వరరావు, కుంచె నాని, తలారి సోమశేఖర్, లంకె శేషగిరి, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌సీసీ క్యాండెట్లకు యూనిఫాం పంపిణీ

చిలకలపూడి పాండురంగ మున్సిపల్ హైస్కూల్ ను మంగళవారం రాష్ట్ర గనులు, భూగర్భవనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశనాయకులలో ఎంతో మంది ఎన్సీసీ ద్వారా నాయకత్వ లక్షణాలు పెంపొందించుకొని దేశానికి ప్రజలకు సేవ చేసి కీర్తి గడించేవారని అన్నారు. ఎన్సీసి క్యాండెట్లకు యూనిఫాం పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు యూవి. కృష్ణమూర్తి కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పంచపర్వాల కాశీ విశ్వనాథం, 9వ డివిజన్ ఇంచార్జ్ కొట్టే వెంకట్రావు, స్థానిక నాయకులు కుంచె నాని, డిప్యూటీ డీఇ శేఖర్ సింగ్, ఎంఈఓలు దుర్గాప్రసాద్, గురుప్రసాద్, విద్యాకమిటీ చైర్మన్ సతీష్, ఎన్సీసీ అధికారి ఏవి. రామాంజనేయులు, పిడి రమేష్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రూ.13.73 కోట్లతో అభివృద్ధి పనులు

పల్లె పండుగ-గ్రామ పంచాయతీ వారోత్సవాల కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యము గురించి తెలుపుతూ గ్రామ సభల్లో ఆమోదించిన పనులను ప్రజల భాగస్వామ్యంతో గ్రామాల్లో గుర్తించిన అభివృద్ధి కార్యక్రమాలకు శంఖుస్థాపనలు చేపట్టి వాటిని సంక్రాంతి పండుగ లోపు పూర్తి చేసుకోవడం లక్ష్యం అన్నారు. మండలంలో కోటి రూపాయలతో 12 పనులు ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. సంక్రాంతి పండుగ లోపు ఈ పనులను పూర్తి చేసుకొని ప్రారంభించుకోవడం జరుగుతుం దన్నారు. ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ మాట్లాడుతూ ప్రజాపాలన రాష్ట్రంలో వచ్చిందని, గ్రామాల్లో వున్న ప్రజలందరికీ సంక్షేమ ఫలాలు అందించడం జరుగుతుందన్నారు. తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహా, చేబ్రోలు మండల ప్రత్యేక అధికారి, డిప్యూటీ కలెక్టర్ లక్ష్మీ కుమారి మాట్లాడు తూ గ్రామాల అభివృద్ధికి చేపడుతున్న ఇలాంటి మంచి కార్యక్రమంలో పాల్గొన డం సంతోషంగా వుందని, గ్రామాభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీడీ డ్వామా వి. శంకర్, చేబ్రోలు మండల తహశీల్దార్ శ్రీనివాస శర్మ, యంపీడీఓ సుజాత, స్థానిక జనసేన పార్టీ నాయకులు మార్కండేయ బాబు పాల్గొన్నారు.

వైన్ షాప్‌కి అనుమతిపై రోడ్డెక్కారు

ఈ ప్రాంతంలో మద్యం షాపు తీసివేసి వేరే జనవాసాలు లేని ప్రాంతంలో మద్యం షాపు ఏర్పాటు చేసుకోవాలని ఆ ప్రాంత ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. నిర్మాణం తాత్కాలికంగా నిలిపివేసినట్లు వైన్ షాప్ యజమాని తెలిపారు.

ముఠా కార్మికుల సమస్యల పరిష్కారానికి సైదులు పోరాటాలు

హమాలి ముఠా వర్కర్స్ యూనియన్ నాయకులు సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏఐటియూసి రాష్ట్ర నాయకులు అంజిబాబు మాట్లాడుతూ సివిల్ సప్లైస్ కార్పొరేషన్ హమాలి ముఠా యూనియన్ తరపున కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సైదులు రాజీలేని పోరాటాలు చేశారని అన్నారు. ఆయన మృతి యూనియన్‌కు, కార్మికులకు తీరని లోటు అన్నారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట నియోజకవర్గం ఏఐటీయూసీ కార్యదర్శి ఉప్పలపాటి రంగయ్య, సివిల్ సప్లై కార్పొరేషన్ యూనియన్ ఉమ్మడి జిల్లా నాయకులు కోట్ల మరియదాస్, యూనియన్ నాయకులు సంపతి వెంకటకృష్ణ, ప్రసాద్, యాకూబ్, జాన్, అశోక్ రెడ్డి, వెంకటేశ్వర్లు, దత్తు తదితరులు పాల్గొని సైదులుకు విప్లవ జోహార్లు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

కృష్ణమ్మ ఒడ్డున డ్రోన్ షో

చేయాల్సిన ఏర్పాట్లపై రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులతో కలిసి కలెక్టర్ సృజన మంగళవారం పున్నమి ఘాట్ బబ్బూరి గ్రౌండ్స్‌ను సందర్శించారు. కార్యక్రమానికి ముఖ్యమంత్రితో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు తదితరులు హాజరుకానున్న నేపథ్యంలో ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా చేయాల్సిన ఏర్పాట్లపై చర్చించారు. డ్రోన్ షో, లేజర్ లైట్ అండ్ సౌండ్ షో, సాంస్కృతిక కార్యక్రమాలను ఆస్వాదించేలా వీఐపీ గ్యాలరీ, పబ్లిక్ గ్యాలరీ.. ఇలా వివిధ గ్యాలరీల ఏర్పాట్లపై అధికారులకు సూచనలిచ్చారు. డ్రోన్ సదస్సు వేదిక అయిన మంగళగిరి సీకే కన్వెన్షన్ నుంచి బబ్బూరి గ్రౌండ్‌కు డెలిగేట్స్‌ను తీసుకురావడం, వాహనాల పార్కింగ్, వివిధ వేదికల ఏర్పాటు తదితరాలపై చర్చించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్.ఎం.ధ్యానచంద్ర, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ గౌతమి శాలి తదితరులు పాల్గొన్నారు.

జీవాలకు ఉచితంగా సామూహిక నట్టల నివారణ కార్యక్రమం

జిల్లా పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో ఈనెల 16వ తేదీ నుండి 31వ తేదీ వరకు గొర్రెలు మేకలకు. ఉచితముగా నట్టల నివారణ మందు వేయడం జరుగుతుందని జిల్లా పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ ఎం.హనుమంత రావు తెలిపారు. నట్టల నివారణ మందు వేయడం ద్వారా జీవాల బరువు పెరిగి, మరణాలు తగ్గుతాయన్నారు. రక్తహీనత నివారించబడి, వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. నట్టల నివారణ ముందును జిల్లాలోని ప్రతి పశు వైద్యశాల లోనూ అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. 15 రోజుల కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది గొర్రెలు మరియు మేకలకు ఉచితంగా మందులను వేయడం జరుగుతుందని జిల్లాలోని గొర్రె, మేకల పశుపోషకులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు హనుమంతరావు ఆ ప్రకటనలో కోరారు.

డీఎస్సీ ఉచిత శిక్షణకు దరఖాస్తులు

రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ ఉత్తర్వుల మేరకు ఎస్‌సీ, ఎస్‌టీ అభ్యర్థులకు ఉచిత డీఎస్సీ శిక్షణ అందించడం జరుగుతుందని...ఇందుకు https://jnanabhumi.ap.gov.in/ (జ్ఞాన భూమి) వెబ్‌సైట్ ద్వారా ఈ నెల 21లోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి కె.శ్రీనివాసరావు ఓ ప్రకటనలో తెలిపారు. సిక్స్ స్టెప్ వెరిఫికేషన్ కూడా ఆయా సచివాలయాల్లో జరగాల్సి ఉంటుందని.. ఈ నెల 27న నిర్వహించే స్క్రీనింగ్ పరీక్షలో మెరిట్ అభ్యర్థులను అర్హత ప్రకారం ఉచిత శిక్షణకు ఎంపికచేయడం జరుగుతుందన్నారు. ఆసక్తి వ్యక్తీకరణ డాక్యుమెంట్ నెం.757795ను ఏపీ ఈ-ప్రొక్యూర్మెంట్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయడం జరిగిందని.. ఆసక్తి ఉన్న శిక్షణ సంస్థలు ఈ నెల 21లోగా ఈ డాక్యుమెంట్‌ను చేసుకోవాలని సూచించారు.

ప్రొఫెసర్ సాయిబాబాది సర్కారు హత్యే

సీపీఐ కృష్ణా జిల్లా సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్‌బాబు

విశాలాంధ్ర-చల్లపల్లి : పౌర హక్కుల ఉద్యమనేత, ఢిల్లీ విశ్వవిద్యాలయం మాజీ ప్రొఫెసర్ జి.ఎన్.సాయిబాబాది సర్కారు హత్య అని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్ బాబు పేర్కొన్నారు. ఇటీవల మృతి చెందిన ప్రొఫెసర్ సాయిబాబా కు చల్లపల్లి లో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రసాద్ బాబు మాట్లాడుతూ 90 శాతం అంగవైకల్యంతో ఉన్న ప్రొఫెసర్ సాయి బాబాను పదేళ్ల పాటు అక్రమంగా నిర్బంధించి అతి క్రూరంగా హింసించడం కక్ష పూరిత ధోరణి కాదా అని ప్రశ్నించారు. సాయిబాబా మృతి మానవహక్కుల ఉద్యమానికి తీరని లోట అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు నక్కా శ్రీనివాసరావు, నాగమల్లి, ప్రజా సంఘాల నాయకులు మీర్ రిజ్వాన్, కొండేటి భాస్కర రావు, సాంబశివరావు, పరుచూరి జనార్దనరావు, అంబేద్కర్ అభిమాని దాసి సీతారామరాజు తదితరులు పాల్గొన్నారు.

మహిళా కానిస్టేబుల్ ఆత్మహత్యాయత్నం!

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): విజయవాడలో మహిళా కానిస్టేబుల్ ఆత్మహత్య యత్నం కలకలం రేపింది. మాచవర సీఐ మందలించారని నిద్రమాత్రలు మింగి ఆత్మహత్య యత్నంకు పాల్పడింది.ఈ ఘటన మంగళవారం విజయవాడ మాచవరం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. నగరానికి చెందిన భవానీ మాచవరం పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పని చేస్తున్నారు. ప్రభుత్వ ఆస్పత్రిలో విధులు నిర్వహిస్తున్నారు. సోమవారం రాత్రి రోల్ కాల్ సమయంలో నలుగురులో సీఐ ప్రకాష్ అసభ్యకరంగా మాట్లాడరని, మందలించారని మనస్థాపంతో నిద్రమాత్రలు మింగి ఆత్మహత్య యత్నం చేశారు. ఈమేరకు కుటుంబ సభ్యులు వెంటనే ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.

సీఐ వేధించారనడం అవాస్తవం : సెంట్రల్ ఏసీపీ దామోదర్

నాలుగేళ్లుగా భవానీ ప్రభుత్వ ఆస్పత్రిలో ఓపీలో పని చేస్తుంది. స్టేషన్ విధులు దృష్ట్యా విధులు నిర్వహించాలని సీఐ ప్రకాష్ ఆదేశాలు ఇచ్చారని సెంట్రల్ ఏసీపీ దామోదర్ అన్నారు. కనీసం శాఖాపరంగా విధులు డ్రస్ కోడ్ (యూనిఫాం) కూడా ఆమె పాటించడంలేదని, ఇది మంచి విధానం కాదని మందలించారు. దీంతో ఆత్మహత్యయత్నంకు పాల్పడింది. ఆమె ఆరోగ్య పరిస్థితి బాగానే ఉంది. మహిళా కానిస్టేబుల్‌ను సీఐ ప్రకాష్ వేధించారని అనడం అవాస్తవం.

విజయవాడలో పైలెట్ ప్రాజెక్టుగా 6 కేటగిరీలకు రుణాలు

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నేషనల్ అర్బన్ లవ్‌లీ హుడ్ మిషన్ 2.0 ద్వారా కేంద్ర ప్రభుత్వం 6 క్యాటగిరిల్లో ఉన్న కామన్ ఇంట్రెస్ట్ గ్రూపులకు రుణ సదుపాయం కల్పించేందుకు విజయవాడ, విశాఖపట్నంను పైలట్ ప్రాజెక్ట్‌గా ఎంపిక చేసినట్లు నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర తెలిపారు. అందులో భాగంగా స్థానిక వీఎంసి ప్రధాన కార్యాలయంలోని మీటింగ్ హాల్‌లో టౌన్ లెవెల్ బ్యాంక్ మేనేజర్లు, యూసీడీ సిబ్బందితో కమిషనర్ మంగళవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. లీడ్ బ్యాంక్ జిల్లా మేనేజర్ ప్రియాంక, 19 బ్యాంక్ కో-ఆర్డినేటర్లు, యుసీడీ పీవో వెంకటేశ్వర్లు, యుసీడీ, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

టీకా వేయించడం ద్వారా మెనింజైటిస్ వ్యాధి నుంచి రక్షణ

విశాలాంధ్ర-విజయవాడ: వ్యాక్సిన్ వేయించడం ద్వారా తీవ్రమైన ఇన్‌ఫెక్షన్ మెనింజైటిస్ వ్యాధి నుంచి పిల్లలను కాపాడుకోవచ్చని ప్రముఖ చిన్న పిల్లల వైద్యులు, అను మై బేబీ హాస్పిటల్ పీడియాట్రిక్ ఇంటెన్సివిస్ట్ డాక్టర్ ఖిజర్ బాషా కన్సల్టెంట్ అన్నారు. ప్రపంచ మెనింజైటిస్ దినోత్సవం సందర్భంగా జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మెనింజైటిస్ వ్యాధి పట్ల అవగాహన పెంచడం, ఈ వ్యాధిని నిర్మూలించడానికి జరుగుతున్న ప్రపంచ ప్రయత్నాలను ముందుకు తీసుకువెళ్లడం, సమస్యను ముందుగా గుర్తించడం, టీకా ద్వారా వ్యాధిని నివారించడం, తద్వారా ప్రాణాలను రక్షించే సామర్థ్యాన్ని ప్రోత్సహించడం కోసం ఈ దినోత్సవం నిర్వహిస్తున్నారన్నారు. ప్రతి సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా 2.5 మిలియన్లకు పైగా మెనింజైటిస్ కేసులు నమోదవుతున్నాయని, ఇది తీవ్రమైన ఆరోగ్య సంక్షోభాన్ని సూచిస్తుందన్నారు. ఈ వ్యాధి బారిన పడుతున్న వారిలో దాదాపు 70 శాతం మంది ఐదు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలు అని చెప్పారు. మెనింజైటిస్ అనేది మెదడు, వెన్నుపాము (మెనింజెస్) చుట్టూ ఉన్న రక్షిత పొరల వాపు అని, సాధారణంగా బ్యాక్టీరియా, ఫంగల్ లేదా వైరల్ ఇన్ఫెక్షన్ వల్ల వస్తుందన్నారు. మెడ పట్టేయడం , జ్వరం, గందరగోళం లేదా మానసిక స్థితి మారడం, తలనొప్పి, వికారం వాంతులు వంటి లక్షణాలు ఉంటాయని, 9 నుంచి 23 నెలల మధ్య వయస్సు ఉన్న పిల్లలు, రోగనిరోధక శక్తి లేని వ్యక్తులు రద్దీగా ఉండే వాతావరణంలో నివసించే కళాశాల విద్యార్థులు వంటి అధిక-ప్రమాదకర వ్యక్తులు, టీకాకు ప్రాధాన్యత ఇవ్వాలి”అని అన్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారులు వివాదాల పరిష్కార కమిషన్, విజయవాడ

సి.సి.నెం.2/2024, సి.సి.నెం.3/2024
సి.సి.నెం.4/2024

బిట్వీన్ :
1. అలేటి అనిల్ కుమార్ (సి.సి.నెం.2/2024)
2. అలేటి వెంకట నారాయణ (సి.సి.నెం.3/2024)
3. బొడగల శ్రీకాంత్ (సి.సి.నెం.4/2024)
– కంప్లయినెంట్లు

మరియు

1. సాహితి ఆర్బిడ్స్ ఇన్ఫ్రాటెక్ ఎల్.ఎల్.పి, హైదరాబాద్, రిప్ బై అథరైజేడ్ సిగ్నేటరి బి. లక్ష్మీ నారాయణ
2. వల్లూరు బసవయ్య చౌదరి
3. వల్లూరు కేశవ్, 4. వల్లూరు సరోజ
5. వల్లూరు ఉమాదేవి – అపోజిట్ పార్టీస్

పై నెంబర్ కేసులలో మీరు 3,4 నెం. ఆపోజిట్ పార్టీలు అయి ఉన్నారు. పై నెంబర్ కేసులు నోటీసు నిమిత్తమై ది. 13-11-2024న వాయిదా వున్నవి. సదరు వాయిదా రోజున మీరు స్వయంగా గానీ, వకీలుగారి ద్వారా గానీ పై కమిషన్ వారి ఎదుట ఉదయం 10-30 గం॥లకు హాజరై అక్షేపణలు వున్న యెడల తెలియపరచుకొనగలరు. లేనిచో మీ పరోక్షముగా తీర్మానించబడును.

(శ్రీ కమిషన్ వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా : 13-11-2024

సం/- చందు హర్షవర్ధన్,
కంప్లయినెంట్లు తరపు అడ్వకేట్, విజయవాడ.
సెల్ : 9908353699

అభ్యసన వైకల్యాలపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-విజయవాడ: ఎన్టీఆర్ జిల్లా సమగ్ర శిక్ష వారి ఆధ్వర్యంలో స్థానిక గాంధీనగర్‌లోని భవిత కేంద్రం వారు మంగళవారం అభ్యసన వైకల్యాల పట్ల ప్రత్యేక అవసరాలు గల పిల్లల తల్లిదండ్రులకు, సమాజానికి అవగాహన కల్పించేందుకు మంగళవారం 2కే వాక్ థాన్ నిర్వహించారు. ఈ ర్యాలీ సీతన్నపేటలోని భవిత కేంద్రం నుంచి వద్ద ఈ వాక్ థాన్ ను విజయవాడ సెంట్రల్ మండల విద్యాశాఖాధికారి -1 డి. సాంబశివరావు, విజయవాడ సెంట్రల్ మండల విద్యాశాఖా ధికారి -2 యు.విజయరామారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా



సాంబశివరావు మాట్లాడుతూ అభ్యసన వైకల్యం గల పిల్లలు చదు వుట, రాయటంలో సమస్యలను ఎదుర్కొంటారన్నారు. తల్లిదం డ్రులు, ఉపాధ్యాయులు వారిని అర్థం చేసుకుని వారు సమస్యల నుంచి బయట పడేందుకు ప్రోత్సహించాలని సూచించారు. విజయ రామారావు మాట్లాడుతూ అభ్యసన వైకల్యాలతో బాధపడు తున్నప్పటికీ ఈ పిల్లలు చక్కని తెలివితేటలు కలిగివుంటారన్నారు. థామస్ ఆల్వాఎడిసన్, స్టీఫెన్ హాకింగ్స్ వంటి వారు కూడా చిన్న వయసులో అభ్యసన వైకల్యాలతో బాధపడ్డవారేనని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీఆర్ ఎంసీ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హర్షియా బేగం, భవిత కేంద్రం ఐఈఆర్‌టీలు కె. వెంకట సుధ, జె. కుమార్ మధు ప్రత్యేక అవసరాలు గల పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రాధాన్యత క్రమంలో సమస్యల పరిష్కారం : ఎమ్మెల్యే సౌమ్య

విశాలాంధ్ర-వీరులపాడు: ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, సమస్యల నుంచి వారిని విముక్తులను చేయడానికే ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. మండల పరిధిలోని అల్లూరు గ్రామంలో ప్రజా దర్బార్ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొన్నారు ప్రజా దర్బార్ కు భారీగా జనం తరలివచ్చారు. పలు గ్రామాల ప్రజలు గ్రామంలోని డ్రైనేజీ, మంచినీటి సమస్య, నూతన పెన్షన్ల అందించాలని వినతి పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో హుస్సేన్, ఎంపీడీఓ అరుంధతి దేవి, ఎంఈఓ కెనడి, ఆర్ డబ్ల్యూ ఎస్, ఆర్అండ్‌బిశాఖల అధికారులు పాల్గొన్నారు.

పిల్లల్లో అభ్యసన వైకల్యాలు సాధారణం: ఎంఈఓ

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: చదువుకునే విద్యార్థుల్లో అభ్యసన వైకల్యాలు అనేవి సర్వసాధారణం అని ఎంఈఓ -1 జి. జగన్మోహన రావు అన్నారు. స్థానిక ఎస్.ఈ.ఆర్.ఎం. హైస్కూల్‌లో మంగళవారం డిస్లెక్సియ వారోత్సవాల్లో భాగంగా పిల్లల్లో సాధారణంగా ఉండే నిర్దిష్ట అభ్యసన వైకల్యాలు గురించి అవగాహన కార్యక్రమం మరియు ర్యాలీ నీ నిర్వహించారు. ఎంఈఓ -2 జి. గోపాల రావు మాట్లాడుతూ 2016 దివ్యంగుల చట్టం అనుసరించి ప్రభుత్వం వారు ప్రకటించిన 21 వైకల్యాలలో నిర్దిష్ట అభ్యసన వైకల్యం కూడా ఒకటని, నిరంతర సాధన ద్వారా పిల్లలలో పురోభివృద్ధిని పెంచాలని, తల్లి దండ్రులు, ఉపాధ్యాయులు ఆ దిశగా ప్రయత్నించాలని అన్నారు. హెచ్ఎం సీహెచ్. ఎల్. వి. రమణ, సిఆర్ఎంటి లు మాధవ, పరమేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు.

వీరులపాడు మండలంలో శంకుస్థాపనలు

విశాలాంధ్ర-వీరులపాడు: మండలంలోని జుజ్జూరు, అల్లూరు గ్రామాలలో కూటమి ప్రభుత్వం తలపెట్టిన 'పల్లె పండుగ'లో ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మంగళవారం పాల్గొన్నారు. జుజ్జూరులో సిసి రోడ్డు 70 లక్షలు, అల్లూరు గ్రామంలో 40 లక్షల రూపాయలతో శిలాఫలకాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ కార్యక్రమం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణా ప్రాంతాల్లో రూ.4500 కోట్లను అభివృద్ధి పనులకు కేటాయించిందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సమన్వయకర్త తంబళ్లపల్లి రమాదేవి, తెదేపా మండల పార్టీ అధ్యక్షుడు కొంద్రగుంట శ్రీనివాస్ కుమార్, సీనియర్ నాయకులు దాములూరి మధుసూదన రావు, కాపా రాంబాబు, గురజాల అజయ్ కుమార్, ఇలాసాగరపు మల్లికార్జునరావు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా అబ్దుల్ కలామ్ జయంతి

విశాలాంధ్ర - పెనుగంచిప్రోలు : పెనుగంచిప్రోలు కెవిఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మంగళవారం 11వ రాష్ట్రపతి అబ్దుల్ కలామ్ జయంతి వేడుకలు ప్రధానోపాధ్యాయురాలు కే.జలజ అధ్వర్యంలో నిర్వహించారు. మొదటఅబ్దుల్ కలామ్ చిత్రపటానికి పాఠశాల ప్రధా నోపాధ్యాయురాలు. కె.జలజ. పుష్పమాల వేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయుడు ముక్కా సత్యనారాయణ కలామ్ జీవితం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి సునీల్ కుమార్, వేగినేటి రమణ, ప్రభుదాస్, జిలాని, నిరంజన్, సుబ్బారావు, రాము.మాస్టారు, కాంత. తదితరులు పాల్గొన్నారు.

19న మొవ్వలో మాడ్యూల్ న్యాయ సేవలు

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : నగరంలోని న్యాయ స్థానాల సముదాయంలో గల న్యాయ సేవా సదన్‌లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆద్వర్యంలో మంగళవారం ఉదయం సీనియర్ సివిల్ జడ్జ్ కెవి. రామకృష్ణయ్య న్యాయ సేవల శిబిరం ఏర్పాట్లపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ నెల 19వ తేదీన మొవ్వలో నిర్వహించనున్న కొత్త తరహా న్యాయ సేవాధికార శిబిరాన్ని సమన్వయంతో విజయవంతం చేయాలని జిల్లా సీనియర్ జడ్జ్ జిల్లా అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జ్ రామకృష్ణయ్య మాట్లాడుతూ ఈ నెల 19వ తేదీన ఉదయం 10 గంటలకు మండల కేంద్రమైన మొవ్వలో మండవ జానకిరామయ్య, సులోచన క్షేత్రయ్య కళ్యాణ మండపంలో కొత్త మాడ్యూల్ న్యాయ సేవల శిబిరం నిర్వహిస్తున్నా మన్నారు. ఈ శిబిరంలో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ సంక్షేమ అభివృద్ధి పథకాలకు సంబంధించిన వివరాలను ప్రజలకు తెలియజేసి అవగాహన కలిగించాలన్నారు. న్యాయం అందుబాటులో ఉండాలనే ఉద్దేశ్యంతో జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఉచితంగా న్యాయ సహాయం, సలహాలు అందించేం దుకు 15100టోల్ ఫ్రీ హెల్ప్ లైన్ నెంబరును అందుబాటులోకి తెచ్చిందని, అవసరమైన వారు సంప్రదించవచ్చన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి కె. చంద్రశేఖర రావు మాట్లాడుతూ న్యాయ శిబిరానికి పరిసరాల్లో ఎలాంటి అగ్ని ప్రమాదాలు జరుగకుండా అగ్నిమాపక యంత్రాలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. శిబిరం ఏర్పాటు చేసే ప్రాంతం, పరిసర ప్రాంతాల్లో చెత్తా చెదారం లేకుండా పరిశుభ్రంగా ఉంచాలని, శిబిరం వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు.ఈ సమావేశంలో ఉయ్యూరు ఆర్డీఓ షారోన్, డిటిడబ్ల్యూఓ ఫణి దూర్జటి, ఎల్ఈ ఎంటిఎస్ జయవర్ధన్ వృద్దులు, దివ్యాంగుల శాఖ ఏడి కామరాజు, బిసి సంక్షేమ అధికారి రమేష్, బీసీ కార్పొరేషన్ ఈడి శంకర రావు, అదనపు డిఎంహెచ్ఓ వెంకట్రావు, కలెక్టరేట్ డిటి నాంచారమ్మ, మొవ్వ డిటి రఘురాం తదితర అధికారులు పాల్గొన్నారు.

'పీఎం సూర్యఘర్ పథకం'లో లక్ష్యం సాధించాలి : కలెక్టర్ బాలాజీ

విశాలాంధ్ర బ్యూరో-మచిలీపట్నం : కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ డీకె. బాలాజీ "పిఎం సూర్యఘర్ బిజిలి ముఫ్తి యోజన" పురోగతిపై మంగళవారం జిల్లాలోని విద్యుత్ ఉద్యోగులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలో పిఎం సూర్యఘర్ పథకం అమలులో వేగాన్ని పెంచి నిర్ణీత లక్ష్యాన్ని సాధించాలని జిల్లా కలెక్టర్ విద్యుత్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ మాట్లాడుతూ పీఎం సూర్యఘర్ పథకం పర్యావరణ పరిరక్షణకు ఉపయోగపడే మంచి కార్యక్రమమని, దాన్ని విజయవంతం చేయవలసిన బాధ్యత అందరిపైన ఉందని స్పష్టం చేశారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో కృష్ణ, ఎన్టీఆర్ జిల్లాల నోడల్ అధికారి భాస్కర్ రావు, కృష్ణాజిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ సత్యానందం, మచిలీపట్నం ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరావు, డీఈలు, విద్యుత్ సహాయకులు పాల్గొన్నారు.

కలామ్ జీవితం ఆదర్శం

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : మాజీ రాష్ట్రపతి డాక్టర్. ఏపీజే అబ్దుల్ కలామ్ 93వ జయంతి సందర్భంగా జగ్గయ్యపేట పట్టణంలో ఎన్టీఆర్ సర్కిల్ వద్ద గల కలాం విగ్రహానికి స్థానిక నేతలతో కలిసి ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ భారత 11వ రాష్ట్రపతి, క్షిపణి శాస్త్రవేత్త ఒక సాధారణ కుటుంబంలో పుట్టి అసాధారణ ప్రజ్ఞ పాటవాలతో భారతదేశపు మిస్సైల్ మ్యాన్ గా పేరుపొందిన భారతరత్న అబ్దుల్ కలామ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రరావు,పట్టణ తెలుగుదేశం పార్టీ సెక్రెటరీ మైనేని రాధాకృష్ణ, కౌన్సిలర్లు సంగెపు బుజ్జిబాబు, గింజుపల్లి వెంకట్రావు,గొట్టే నాగరాజు, సామినేని మనోహర్, పొట్టపొంగు బాబురావు,పూసల పుల్లారావు, దువ్వల రామకృష్ణ మరియు నాయకులు పి.ఎం.ఎస్.ఆర్ బాబ్జి, షేక్ అక్బర్, కాశినీడి బుజ్జిబాబు, గింజుపల్లి కృష్ణ, నంద్రు ప్రసాద్ పాల్గొన్నారు.

రైల్వేలో పరిశుభ్రమైన వాతావరణానికి కృషి చేయాలి : డీఆర్ఎం

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : రైల్వేలో పరిశుభ్రమైన వాతావరనానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని డిఆర్ఎం నరేంద్ర ఎ పాటిల్ సూచించారు. మంగళవారం డివిజనల్ కార్యాలయంలో ఆయన మాట్లా డుతూ విజయవాడ డివిజన్ స్వచ్ఛతా పఖ్వాడా క్యాంపెయిన్ విజయవంతంగా ముగిసిందన్నారు. విజయవాడ రైల్వే డివిజన్‌లో అన్ని విభాగాల్లో పరిశుభ్రమైన వాతావరణం కలిగే విధంగా అధికారులు,సిబ్బంది పెద్దఎత్తున నెల రోజుల పాటు స్వచ్ఛతా డ్రైవ్ చేపట్టామని దానిలో భాగంగా 12,000 మొక్కలు నాటడం 600 టన్నుల వ్యర్థాలను సేకరించి తొలగించారు. డివిజన్‌లో 500 టార్గెట్ యూనిట్లను కవర్ చేస్తూ 149 స్టేషన్లలో పరిశుభ్రత డ్రైవ్. సిబ్బందితో సహా 25,000 మందికి పైగా ప్రజల భాగస్వామ్యంతో 250 స్వచ్ఛతా ప్రతిజ్ఞ కార్యక్రమాలు నిర్వహించామన్నారు. 120 రైళ్లను శుభ్రం చేసి, స్టేషన్లలో ప్లాస్టిక్ బాటిల్ క్రషర్లను ఏర్పాటు చేశామన్నారు.సీనియర్ డిఈఎన్‌హెచ్ఎమ్ కిషోర్ మాట్లాడుతూ ఎన్విరాన్‌మెంట్ & హౌస్‌కీపింగ్ విభాగం గత ఒక నెలలో చేపట్టిన పనిని వివరించారు. అనంతరం అధికారులు,సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఏడిఆర్ఎ,ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

రవాణా శాఖలో ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల పదోన్నతులలో రిజర్వేషన్లు అమలు చేయాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : రవాణా శాఖలో ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల పదోన్నతులలో రిజర్వేషన్లు అమలు చేయాలని, చట్ట వ్యతిరేక క్యాచ్ అప్ రూల్ అనుసరించడం సుప్రీంకోర్టు తీర్పులకు,జీవో నెంబర్ 26 ప్రకారం వ్యతిరేకంగా ఉందనీ సమతా సైనిక్ రాష్ట్ర అధ్యక్షులు బేతాళ సుదర్శన్ రావు అన్నారు. మంగళవారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దశాబ్దాలుగా ఎస్సీ,ఎస్టీ ఉద్యోగులు పోరాడి సాధించుకున్న రాజ్యాంగ సవరణలు 77,85 ప్రమోషన్లలో రిజర్వేషన్లు అమలు చేయాల్సి ఉన్న రవాణా శాఖలో ఉన్నతాధికారులు అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి ,అధికారులు పరిశీలించి వెంటనే తగు న్యాయము చేయాలని లేకుంటే ఎస్సీ,ఎస్టీ ఉద్యోగ సంఘాలన్నీ ఏకతాటిపై వచ్చి సచివాలయం ముట్టడికి కార్యాచరణ చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఇండియన్ లేబర్ పార్టీ జాతీయ అధ్యక్షులు డాక్టర్ మధు ఇంకాయ్య,ఆంధ్ర మాల్యాద్రి,వై.శ్యాంమ్ కుమార్ బిఐస్ నల్లబోతుల మోహన్ కుమార్ ధర్మ,ఉద్యమ, సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా అబ్దుల్‌కలాం జయంతి వేడుకలు

విశాలాంధ్ర-కంచికచర్ల: మన దేశ అణు వైజ్ఞానిక రంగంలో విప్లవాత్మక మార్పులతో దేశ ఖ్యాతిని విశ్వ వ్యాప్తం గా చాటిన మహనీయులు ఏపిజే అబ్దుల్ కలాం అని నందిగామ జనసేన పార్టీ సమన్వయకర్త శ్రీమతి తంబళ్లపల్లి రమాదేవి అన్నారు. భారత మాజీ రాష్ట్రపతి, భారతరత్న అవార్డు గ్రహీత ఏపీజే అబ్దుల్‌కలాం జయంతి పురస్కరించుకుని ముఖ్య అతిథిగా విచ్చేసిన తంబళ్లపల్లి రమాదేవి కంచికచర్ల నెహ్రూ సెంటర్ లో గల జనసేన కార్యాలయంలో ఏపిజే అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. భారత దేశ క్షిపణి వ్యవస్థ పితా మహులు ప్రపంచ శాంతి కోసం పరితపించిన శాంతి కాముకులని, నిజాయితీగా ఉంటూ సరళమైన జీవన విధానంతో సమస్త ప్రపంచాని కి స్ఫూర్తిగా నిలిచిన నిరాడంబరుడు అని అన్నారు. అనంతరం మాజీ రాష్ట్రపతి భారత రత్న అవార్డు గ్రహీత ఏపిజే అబ్దుల్ కలాం పుట్టిన రోజు సందర్భంగా జనసేన పార్టీ నాయకులు కంచికచర్ల మండల పరిషత్ హైస్కూల్లో సత్రం బడి లో ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థుల కు పెన్నులు పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల జనసేన అధ్యక్షుడు నాయిని సతీష్ జనసేన నాయకులు దేవిరెడ్డి శ్రీనివాసరావు,కంభంపాటి తిరుమలరావు, పెద్దినీడి హరి, జెర్రిపోతుల చంటిబాబు,చిన్నంశెట్టి బాలాజీ,పుప్పాల వేణు,కొఠారి దేవేంద్ర,ముత్యల రోజా రమణి, కంభంపాటి రమాదేవి,కొమ్మా నరేష్, పసుపులేటి గోపి,కోన సుబ్బు జనసేన పార్టీ జనసైనికులు వీర మహిళలు పాల్గొన్నారు.

రూ.20 లక్షలతో సీసీ రోడ్లు : మాజీ ఎమ్మెల్యే రావి

విశాలాంధ్ర-గుడివాడ : ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం గుడివాడ రూరల్ మండలంలో రూ.20లక్షల నిధిలతో దింటకూరు, నూజెల్ల గ్రామలలో పల్లే పండుగ నిర్వహించి సిసి రోడ్లుకు మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రావి మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నూరు శాతం పరిష్కరించడమే లక్ష్యంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము నిరంతరం కష్టపడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు వాసే మురళి, జనసేన నాయకులు బూరగడ్డ శ్రీకాంత్, బిజెపి నాయకులు దావులూరి సురేంద్రబాబు, ఎండిఓ విష్ణు ప్రసాద్, నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, Vinisha Kumari Mahesh Kumar (Old Name), W/o. Chirag Chouhan, R/o. # 27-34-20, Rajagopala Chari Street, Governorpet, Vijayawada - 520 002, NTR Dist., A.P. I, declare that I, have changed my name as **VINISHA CHOUHAN** (New Name). Here after my name is known and called as **VINISHA CHOUHAN.**

ఇరిగేషన్, డ్రైనేజీ వ్యవస్థల అభివృద్ధికి నిధులు

విశాలాంధ్ర-ఘంటసాల: సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సహకారంతో నియోజకవర్గంలో డ్రైనేజీ, ఇరిగేషన్ వ్యవస్థల సమగ్ర అభివృద్ధికి స్టేట్ డిజాస్టర్ మిటిగేషన్ (ఎస్.డీ.ఎం.ఎఫ్) నిధుల నుంచి రూ.ఐదు కోట్ల 90 లక్షల 32 వేలు నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. మంగళవారం ఘంటసాలలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రధానంగా మేడూరు, పమిడిముక్కల, అచ్చెంపాలెం, కొడాలి, దేవరకోటల, గుండేరు డ్రైనేజీ బేసిన్ పరిధిలో గుండేరు మేజర్ డ్రైనేజీ సమగ్ర అభివృద్ధికి రూ.కోటి 95 లక్షల 18 వేలు మంజూరు అయినట్లు తెలిపారు. రత్నకోడు మేజర్ డ్రైనేజీ అభివృద్ధికి రూ.73.35 లక్షలు మంజూరు అయినట్లు తెలిపారు. అవనిగడ్డ డ్రైనేజీ సెక్షన్ నెంబర్-1 డ్రైనేజీ అభివృద్ధికి రూ.15.65లక్షలు, గోపన్న చెరువు మైనర్ డ్రైనేజీ అభివృద్ధికి రూ.9.55 లక్షలు, చల్లపల్లిలోని చిల్లలవాగు మీడియం డ్రైనేజీ అభివృద్ధికి రూ.24.89 లక్షలు, అవనిగడ్డ డ్రైనేజీ సెక్షన్-1 పరిధిలోని ఔట్ ఫాల్ స్లూయిజుల కేటీటీ బ్యాంక్స్ అభివృద్ధికి రూ.19 లక్షలు మంజూరు అయినట్లు వివరించారు. సమావేశంలో నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్, టిడిపి ఘంటసాల మండల అధ్యక్షులు తుమ్మల చౌదరి బాబు, సీనియర్ నాయకులు పరుచూరి సుభాష్ చంద్రబోస్, అయినంపూడి భాను ప్రకాష్ పాల్గొన్నారు.

కొత్తఓటర్ల నమోదు పై అవగాహన

విశాలాంధ్ర-కూచిపూడి: మొవ్వ వి ఎస్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో పొలిటికల్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో ప్రత్యేక ఓటర్ల నమోదు 2024 (స్వీప్) మంగళవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తాసిల్దార్ కే మస్తాన్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఎన్నికల పాత్ర, ప్రజల యొక్క ఓటు విలువ అవగాహన కల్పిస్తూ 18 సంవత్సరాలు నిండిన విద్యార్థిని విద్యార్థులు అందరూ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎస్ మాధవి,వైస్ ప్రిన్సిపాల్ కె ఆర్ మంజుల, పొలిటికల్ సైన్స్ అధ్యాపకులు డాక్టర్ ఎం సుందర్ రావు, హిస్టరీ, ఎకనామిక్స్ అధ్యాపకులు జి సురేష్ బాబు, కెప్టెన్ ఆర్ వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

నిడుమోలులో దశాబ్దకాలమైనా కొలిక్కిరాని స్థలవివాదం

విశాలాంధ్ర-కూచిపూడి : మచిలీపట్నం.. విజయవాడ జాతీయ రహదారి విస్తరణలో భాగంగా మొవ్వ మండలంలోనినిడుమోలు జాతీయ రహదారిలోని స్థల వివాదం స్థల యజమానికి ప్రభుత్వానికిదశాబ్ద కాలందాటుతున్నా నేటికీ పరిష్కారంకు నోచుకోలేదు. ప్రస్తుతంఈ సమస్య జిల్లా జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ దృష్టికి వెళ్లడంతో ఆమె ఆదేశాలతో అధికారులు మంగళవారం విచారణ నిర్వహించారు. స్థలవివాద సమస్య జేసీ దృష్టికి వెళ్లడంతో ఆమె ఆదేశాలతోఉయ్యూరుఆర్డీఓ బి.ఎస్ .హేలషారోన్ మొవ్వ తాసిల్దార్ కే. మస్తాన్ లు జాతీయ రహదారి ఆ స్థలం వద్దకు వెళ్లి విచారణ నిర్వహించారు. ఆర్డీవో వద్ద కూడా జాతీయ రహదారి విస్తరణలో కోల్పోయిన స్థలం మూడు సెంట్లు అని ఈశ్వరరావు పేర్కొనడంతో దీనికి సంబంధించిన డాక్యుమెంట్స్ ఇవ్వమని అడగగా దస్తావేజులు తనలాయర్ వద్ద ఉన్నాయని ఈనెల18వ తేదీన మీకు అందించగలననిపేర్కొన్నాడు. విచారణలో నేషనల్ హైవే సర్వేయర్ శ్యామ్, మొవ్వమండల సర్వేయర్ ఏ కిషోర్, వీఆర్వో (ఇంచార్జ్) ఏ రవి పాల్గొన్నారు.

మండలంలో డిస్లెక్సియా వారోత్సవాలు

విశాలాంధ్ర-పెదపారుపూడి : మండలంలో డిస్లెక్సియా వారోత్సవాలు ప్రారంభించినట్లు ఐ ఈ ఆర్ పి జి హరిబాబు మంగళవారం తెలిపారు. డిస్లెక్సియా నిర్దిష్ట అభ్యాసన గురించి ప్రధానంగా అటువంటి వ్యక్తులకు (విద్యార్థులకు) ప్రధానంగా చదవడం రాయడం వంటి నైపుణ్యాలపై ప్రభావం చూపిస్తుందని విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించేందుకు పెదపారుపూడి గ్రామ వీధిలో ర్యాలీ నిర్వహించడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ:1 బి శ్రీనివాస్, ఎంఈఓ: 2 కే సురేష్, జడ్పీహెచ్ఎం భవాని, సిఆర్పిలు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధే కూటమి లక్ష్యం : ఎమ్మెల్యే వర్ల

విశాలాంధ్ర-పమిడిముక్కల: రాష్ట్ర చరిత్రలో గ్రామాలు అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వ లక్ష్య మని ఎమ్మెల్యే వర్ల కుమార రాజా అన్నారు. మంగళవారం మేడూరులో "పల్లె పండుగ"కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వర్ల మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం బాధ్యత జవాబుదారి తో పనిచేస్తుందని ప్రజా సమస్యలు తీర్చే నాయకుడు మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ని అలాగే గ్రామీణులు కనీసం నడకదారి సరిగా ఉండాలనే ఉద్దేశ్యంతో మన ఉప ముఖ్యమంత్రి పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి పవన్ కళ్యాణ్ పల్లె పండుగ కార్యక్రమం చేపట్టారని అన్నారు.మన మండలం లో రూ.24 కోట్ల తో 416 సిసి రోడ్లు నిర్మించటానికి శ్రీకారం చుట్టామన్నారు.కూటమి ప్రభుత్వం ఏ పని చేపట్టినా పూర్తి పారదర్శకంగా ఉంటుందని ఉపాధి హామీ పథకం గొప్ప పని పథకమని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జి.స్వర్ణలత తెదెపా నాయకులు జక్కా శ్రీనివాస రావు జి.సురేష్ సుంకర వెంకటేశ్వర స్వామి, మహిళలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వాడి వేడిగా సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-నందిగామ: నందిగామ మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశంలో పలు సమస్యలపై వాడి వేడిగా చర్చ జరిగింది. ఎంపీపీ ఆకుల హనుమంత రావు అధ్యక్షతన మంగళవారం మధ్యాహ్నం జరిగిన సర్వసభ్య సమావేశంలో ఎంపీడీవో పి శ్రీనివాసరావు గ్రామాల్లో నెలకొన్న ఉన్న సమస్యలపై పాలకులు అధికా రుల దృష్టికి తీసుకురావాలని తెలుపుతూ, గ్రామాల్లో మరమ్మతులు గురైన బోర్లకు 7 లక్షల రూపాయల నిధులతో18 రకాల నాణ్యమైన సామాగ్రి అందుబాటులో ఉందని, ప్రతి గ్రామానికి గ్రామ కార్యదర్శి ప్రభుత్వం నియమిచ్చిందని సచి వాలయం సిబ్బంది,గ్రామ పాలకులకు అందుబాటులో ఉంటూ సమయ పాలన పాటించక పోతే చర్యలు తప్పవని తెలిపారు. సమావేశంలో ఎంపీటీసీ సభ్యురాలు కొమ్మినేని శోభారాణిమాగల్లు లో 22 మంది సన్న కారు రైతులకు ఈ క్రాపు నమోదైన రైతులకు పరిహార అంద లేదని,అదేవిధంగా కంచల ఎంపీటీసీ సభ్యుడు రామిరెడ్డి సీతయ్య మాట్లా డుతూ గ్రామంలో వందల ఎకరాల మాగాని నీట మునిగిన రైతులకు పరిహారం అందలేదని తెలిపారు. పలువురు సర్పంచులు,ఎంపీటీసీ సభ్యులు మాట్లాడుతూ గ్రామాలు అంధకారం లో ప్రజలు విద్యుత్ లేకపోవడంతో రైతాంగంఇబ్బంది పడుతున్నారని, తాగునీటి సమస్య, అధికంగా ఉన్నదని ఆర్డబ్ల్యూఎస్,విద్యుత్ శాఖ రూరల్ అధికారుల ను నిలదీశారు. కంచల మునేటి సమీపంలో ఇసుక పాయింటు ఏర్పాటు చేసినట్లు తాసిల్దార్ సురేష్ బాబు తెలిపారు. శాఖల వారీగా అధికారులు ప్రభుత్వం అమలు చేస్తున్న పలు పథకాలను పాలకులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు అధికారులు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువత అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే కాగిత

విశాలాంధ్ర-బంటుమిల్లి :- నిరుద్యోగ యువత అభివృద్ధి సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలను ఏర్పాటుచేస్తుందని, దానిని యువత సద్వినియోగం చేసుకోవాలని పెడన నియోజకవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణప్రసాద్ పిలుపునిచ్చారు. కళాశాల ప్రిన్సిపాల్ రామారావు, కళాశాల లెక్చరర్ పీవీ గిరి, గంగాధర్ సిబ్బంది ఉన్నారు.

రైతు బజార్లో రాయితీపై కూరగాయలు

విశాలాంధ్ర-నందిగామ: నిత్యావసర వస్తువులు పంపిణీ పై వినియోగదారుల హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వం మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో నందిగామ రైతు బజార్లో అందించే నాణ్యమైన కూరగాయలను రిటైల్ మార్కెట్లో కంటే కిలో రూ. 20 నుండి రూ.25 తక్కువలో సరసమైన ధరలకే విక్రయిస్తుందని ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని నందిగామ రైతు బజార్ ఎస్టేట్ ఆఫీసర్ రవిబాబు తెలిపారు.ఆయన విలేకరులతో మాట్లాడుతూ మార్కెటింగ్ శాఖ మంత్రి అచ్చం నాయుడు ఆదేశాల మేరకు అక్టోబర్ రెండో తేదీ నుండి రైతు బజార్లో సబ్సిడీపై ఉల్లిపాయ లు, టమాటా, పామాయిల్, సన్ ఫ్లవర్ ఆయిల్ ప్రత్యేక కౌంటర్ల ద్వారా విక్రయిస్తున్నట్లు పేర్కొన్నారు. రైతు బజార్లో మంగళవారం రేట్ల ప్రకారం కిలో టమాట రూ.45, ఉల్లిపాయ రూ.33, పామాయిల్ రూ.110, సన్ఫ్లవర్ ఆయిల్ రూ.124 సబ్సిడీపై అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగదారులు ఉపయోగించు కోవాలని ఎస్టేట్ ఆఫీసర్ తెలిపారు.

మున్సిపల్ కార్మికులకు కనీస వేతన చట్టం అమలు చేయాలి

విశాలాంధ్ర-విజయవాడ: మున్సిపల్ కార్మికులకు కనీస వేతన చట్టం అమలు చేయాలని ఏఐటీయూసీ విజయవాడ నగర ప్రధాన కార్యదర్శి మూలి సాంబశివరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక చిట్టినగర్ కలరా హాస్పిటల్ వద్ద మంగళవారం జరిగిన మున్సిపల్ కార్మికుల కార్నర్ మీటింగ్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కనీస వేతనం మున్సిపల్ కార్మికులను అమలు చేయాలన్నారు. విస్తరిస్తున్న నగరం, పెరుగుతున్న జనాభా కి అనుగుణంగా శానిటరీ కార్మికుల సంఖ్యను పెంచాలని కోరారు. ఈ నెల 24వ తేదీ గాంధీనగర్లోని హనుమంతరాయ గ్రంథాలయంలో నిర్వహించనున్న మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర మహాసభను జయప్రదం చేయాలని కోరారు. కార్మికులకు చెల్లించాల్సిన అలవెన్సులన్నీ వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఒప్పంద కార్మికులను క్రమబద్ధీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర అధ్యక్షుడు కేఆర్ ఆంజనేయులు, నాయకులు బుద్దె రాజా, మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు జెక్కి జేమ్స్, తుపాకుల నాగేశ్వరరావు, స్థానిక నాయకులు ఆర్. ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

వెంపటి చినసత్యంకు నివాళులు

విశాలాంధ్ర-కూచిపూడి : ప్రముఖ కూచిపూడి నాట్య చార్యులు, నాట్య లెజెండ్ పద్మభూషణ్ డాక్టర్ వెంపటి చినసత్యం 95వ జయంతి వేడుకలు మంగళవారం పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం శ్రీ సిద్ధేంద్ర యోగ కూచిపూడి నాట్య కళా పీఠంలో నిర్వహించారు. కళాపీఠం వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఆధ్వర్యంలో వెంపటిచినసత్యం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఏలేశ్వరపు శ్రీనివాసులు, టీచింగ్ అసిస్టెంట్స్ డాక్టర్ వేదాంతం వెంకట దుర్గా భవాని, పసుమర్తి హరినాథ శాస్త్రి, గ్రంథాలయ పాలకులు ఏలేశ్వరపు వెంకటేశ్వర ఫణి కుమార్, ఎం. పి. ఏ.విద్యార్థినిలు వసుధ, శ్రీలత, మానస, భార్గవి, లతోపాటు సిబ్బంది, హైస్కూల్ విద్యార్థినివిద్యార్థులు, నాట్యాచార్యులు గ్రామస్తులు పాల్గొన్నారు. అనంతరం లడ్డూలు పంపిణీ చేశారు..

గొప్ప శాస్త్రవేత్త ఏపీజే అబ్దుల్ కలాం : మండలి

విశాలాంధ్ర-అవనిగడ్డ : క్షిపణి పరిశోధన రంగంలో భారతదేశాన్ని అత్యున్నత స్థాయికి తీసుకువెళ్లిన గొప్ప శాస్త్రవేత్త ఏపీజే అబ్దుల్ కలాం అని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. మంగళవారం అవనిగడ్డలోని గాంధీక్షేత్రంలో భారతదేశ మాజీ రాష్ట్రపతి, క్షిపణి శాస్త్రవేత్త, భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలు గ్రామీణ యువజన వికాస సమితి అధ్యక్షులు మండలి వెంకట్రామ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. గాంధీ క్షేత్రం ఆవరణలోని అబ్దుల్ కలాం విగ్రహానికి ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, మండలి వెంకట్రామ్ పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో దివిసీమ లలిత కళా సమితి కార్యదర్శి కూనపరెడ్డి చంద్రశేఖరరావు, ప్రముఖ సీనియర్ అయ్యప్ప గురుస్వామి తుర్లపాటి రామ్మోహనరావు, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరావు, టీడీపీ అవనిగడ్డ మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు, టీడీపీ గ్రామ అధ్యక్షులు అన్నపరెడ్డి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

అరుద్ర శత జయంతిని విజయవంతం చేయండి



విశాలాంధ్ర-గుడివాడ : ఈనెల 27వ తేదీ ఆదివారం స్థానిక సుందరయ్య భవనం లో ఆరుద్ర శత జయంతి ఉత్స వాలు నిర్వహిస్తున్నట్లు సాహితీ స్రవంతి గౌరవ అధ్యక్షుడు లంకా సురేంద్ర తెలిపారు. మంగళవారం స్థానిక సుందర్య భవనంలో ఏర్పాటు చేసిన విలేకర్లు సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 27వ న జరిగే అరుద్ర శత జయంతి వేడుకలకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు కంగారు మోహన్, కృష్ణాజిల్లా అధ్యక్ష కార్యదర్శులు సత్యజీ, సత్యంలు పాల్గొంటారని, కవులు, మేధావులు, సాహితీ ప్రియులందరూ పాల్గొలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ కొమ్ముల సురేష్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.సి.పి రెడ్డి, కోశాధికారి అవిరెన్నేని వెంకటేశ్వరరావు, సభ్యులు యల్లమర్తి కోటేశ్వరరావు, వసుధ బసవేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

డిస్లెక్సియాపై అవగాహన ప్రదర్శన



విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: డిస్లెక్సియా వ్యాధిపై అవగాహన పెంపొందించేలా విద్యార్థులు మంగళవారం విస్సన్నపేటలో అవగాహన ప్రదర్శన నిర్వహించారు. భవిత కేంద్రం ఆధ్వర్యంలో స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల నుంచి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన మండల విద్యాశాఖాధికారి సుధాకర్ మాట్లాడుతూ, తెలివితేటలు ఉండీ విద్యలో వెనుకంజలో ఉండే జన్యుపరమైన లోపాన్ని డిస్లెక్సియా వ్యాధిగా గుర్తించినట్లు తెలిపారు. ప్రతి ఏడాది అక్టోబరు నెలను అంతర్జాతీయ స్థాయిలో అవగాహన మాసంగా జరుపుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆయనతోపాటు పాఠశాల హెచ్ఎం రవీంద్రనాథ్, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సిమెంట్ రోడ్లకు శంకుస్థాపన

విశాలాంధ్ర-కాకుమాను: కొమ్మూరు గ్రామంలో పల్లె పండుగ వారోత్స వాలలో భాగంగా ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు రూ.15 లక్షలతో రెండు సిమెంట్ రోడ్లకు మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లెల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని చెప్పారు. ఈసందర్భంగా గ్రామంలోని వాటర్ ప్లాంట్ అభివృద్ధికి పెదనందిపాడు గ్రామ టీడీపీ అధ్యక్షుడు రావి శివరామకృష్ణయ్య లక్ష రూపాయల చెక్కును విరాళంగా ఎమ్మెల్యేకు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో యుగకీర్తి, తహసిల్దార్ వెంకటస్వామి, రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి నక్కల ఆగస్టీన్, సంగండైరీ మాజీచైర్మన్ కొల్లా వీరయ్యచౌదరి,మాజీ ఎంపీపీ నక్కల శైలజ,మైనార్టీ నాయకుడు అబ్దుల్ నబీ, పావులూరి సాంబశివరావు, తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మీ ఆరోగ్యం మీ చేతుల్లోనే...

విశాలాంధ్ర-తుళ్లూరు: అంతర్జాతీయ చేతుల పరిశుభ్రత దినోత్సవం స్థానిక గ్రామ పంచా యతీ, జిల్లా పరిషత్ హైస్కూల్‌లో మంగళ వారం జరిగింది. ఈ సందర్భంగా ఎంఈవో వి.రాజశేఖర్ విద్యార్థుల నుద్దేశించి మాట్లాడుతూ చేతులను పరిశుభ్రంగా ఉంచుకుంటే రోగాల బారిన పడకుండా ఉండొచ్చని అన్నారు. మీ చేతుల్లోనే మీ ఆరోగ్యం అన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. స్వచ్ఛ భారత్ కోఆర్డినేటర్ భిక్షం బాబు చేతులు శుభ్రం చేసుకునే విధానాన్ని గురించి విద్యార్థులకు వివరించారు. స్వచ్ఛ భారత్ మిషన్ కార్యక్రమంలో భాగంగా జరిగిన చేతుల పరిశుభ్రత దినోత్సవంలో స్కూల్ ప్రదానోపాధ్యాయులు జి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

నిమజ్జనం వేడుకల్లో అపశృతి

విశాలాంధ్ర-దాచేపల్లి : అమ్మవారి విగ్రహాన్ని నిమజ్జనం కోసం సోమవారం రాత్రి ట్రాక్టర్‌లో పొందుగల తీసుకెళ్తుండగా అపశృతి దొర్లింది. ప్రధాన రహదారిపై వెనుక వైపు నుంచి లారీ అతి వేగంగా వచ్చి ఢీకొంది. దాంతో ట్రాక్టర్‌లో ఉన్న ముగ్గురు వ్యక్తులకు స్వల్ప గాయాలయ్యాయి. చికిత్స కోసం ఆసుపత్రికి వెళ్ళారు. ఆ తర్వాత యధావిధిగా అమ్మ వారి విగ్రహాన్ని కృష్ణానదిలో నిమజ్జనం చేశారు.

'సుమేధ' లో అబ్దుల్ కలాం జయంతి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: స్థానిక ఎన్జీజీవోస్ కాలనీలోని సమేధ హై స్కూల్ నందు మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకొని వక్తృత్వ పోటీలు ఐసీఐ గుంటూరు వారి తరుపున డా.ఆతుకురి వీర రాఘవ ఆధ్యర్యంలో జరిగినాయి. ఈ సందర్భగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విజేతలకు మంగళవారం బహుమతి ప్రధానం జరిగింది. డా.వీర రాఘవ మాట్లాడుతా విద్యార్థులకు చదువుతో పాటు సామజిక స్పృహను కూడా అలవాటు చేసుకోవాలని కలాం 'ఎఫ్ఏఐఎల్' గురించి విద్యార్థులకు చక్కగా వివరించారు. ఈకార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ మున్నంగి చంద్రశేఖర్ రెడ్డి, ఉపాధ్యాయులు, ఐసీఐ గుంటూరు ప్రతినిధులు పాల్గొన్నారు.

భవిష్యత్ పారిశ్రామికవేత్తలుగా యువత అడుగులు వేయాలి

'ఎంటర్ ప్రెన్యూర్‌షిప్'లో డాక్టర్ షమ సుల్తానా

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : నేటి యువత భవిష్యత్ తరాల పారిశ్రామిక వేత్తలుగా అడుగులు వేయాలని హోప్ విన్ హాస్పిటల్స్ చైర్మన్, మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి (ఎంహెచ్‌పీఎస్) ఉమెన్స్ వింగ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ షమ సుల్తానా పిలుపునిచ్చారు. మంగళవారం కేఎల్ యూనివర్సిటీలోని పీకాక్ ప్రాంగణం నందు 'ది ఎంటర్ ప్రెన్యూర్షిప్ జర్నీ వర్సెస్ ఐపిఆర్ (ఎ చాలెంజింగ్ సక్సెస్‌ఫుల్ కెరీర్)పై ప్రత్యేక సమావేశం జరిగింది. డాక్టర్ షమ సుల్తానా గెస్ట్ లెక్చరర్‌గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇస్రో సైంటిస్ట్ చందు సాంబశివరావుకు అవార్డు అందజేశారు. అలాగే విచ్చేసిన ఇతర ప్రముఖులకు ఆమె శాలువా, మెమెంటోలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ భవిష్యత్ తరాల వ్యాపారవేత్తలకు ఇటువంటి సమావేశాలు ఎంతో దోహదపడతాయని అన్నారు. ఇటువంటి రంగంలో ఉన్న వివిధ ప్రముఖులు భవిష్యత్ తరాల కోసం మరిన్ని సమావేశాలు పెట్టి నేటి యువత పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు దోహదపడాలని సూచించారు. ఈ సమావేశంలో ఎన్నారై గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తిలక్‌బాబు పిడికిటి, స్పేస్ సైంటిస్ట్ చందు సాంబశివరావు, ఎన్ఆర్‌టి, ఎన్ఆర్ఐ టీడీపీ పార్టీ ఇన్వెస్టర్ ఎనలిస్ట్ శేషుబాబు కానూరి, మాజీ జాయింట్ కమిషనర్ (జిఎస్టి)తమ్మిరెడ్డి శివశంకర్, ఎంఎస్ ఎంఈ అండ్ బిజినెస్ కన్సల్టెంట్స్ పార్ట్నర్ సిఏ పర్వేజ్, లీడింగ్ ఎడ్జ్ విజన్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ అజయ్ కుమార్, గ్లోబల్ ఐటీ సొల్యూషన్స్ మేనేజింగ్ డైరెక్టర్ (తిరుపతి) కె.వెంకట కామేష్, శ్రీ విజ్ఞాన్ టెక్నాలజీస్ మేనేజింగ్ డైరెక్టర్ ఎ.ప్రసాద్, ఎన్టీఆర్ కాలేజ్ జనరల్ మేనేజర్ కానూరి శేషుబాబు, ఎంఎస్ఎంఈ ప్రిన్సిపల్ డాక్టర్ రాఘవరావు, గిరిధర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ డిస్లెక్సియా దినోత్సవం

విశాలాంధ్ర-తెనాలి : ప్రపంచ డిస్లెక్సియా వారంగా ప్రతి ఏటా అక్టోబర్ నెలలో జరుపుకునే డిస్లెక్సియా వారోత్సవాలు మొదటి రోజు మంగళవారం కొత్తపేటలోని రావిసాంబయ్య మున్సిపల్ బాలుర ఉన్నత పాఠశాలలో జరిగింది. మండల విద్యాశాఖాధికారుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. తొలుత విద్యార్థిని విద్యార్థులచే గాంధీచౌక్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఎంఈఓ ఎం.లక్ష్మీనారాయణ మాట్లాడుతూ డిస్లెక్సియా అనేది ప్రత్యేకమైన నేర్చుకునే లోపం అని ఇది ప్రధానంగా చదవడం రాయడం నైపుణ్యాలపై ప్రభావం చూపిస్తుందన్నారు. డిస్లెక్సియా గురించి విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం ముఖ్యఉద్దేశంగా ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. చాలా మంది విద్యార్థులు మంచి మేథస్సు కలిగివుండి కూడా పాఠాన్ని సులభంగా చదవడం, రాయడం, అర్థం చేసుకోవడంలో ఇబ్బంది పడుతున్నారని, ప్రాథమిక దశలోనే ఇటువంటి విద్యార్థులను గుర్తించి తల్లిదండ్రులకు కూడా అవగాహన కల్పిస్తే విద్యతోపాటు భవిష్యత్తులో వృత్తిపరంగా విజయవంతం అవుతారనే ఉద్దేశంతో ఈ అవగాహన వారోత్సవాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో బాయ్స్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు సుందరరావు, ఇన్‌క్లూజివ్ ఎడ్యుకేషన్ టీచర్ సునీల్, ఐఈడి టీచర్ సునీత, ఉపాధ్యాయని ఉపాధ్యాయులు, సిఆర్ఎంటిలు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

చేతులు పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమం

విశాలాంధ్ర-ప్రత్తిపాడు : మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ పరిధిలో అంతర్జాతీయ చేతులు పరిశుభ్రత దినోత్సవం కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు చేతులు శుభ్రపరచుకోవడం వలన ఏ విధంగా ఆరోగ్యంగా ఉండాలో అవగాహన సదస్సు నందు తెలియజేశారు. ప్రతిపాడు గ్రామ పంచాయతీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు నిర్వహించిన కార్యక్రమానికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా మల విసర్జనకు ముందు మల విసర్జన తర్వాత, భోజనం చేయడానికి ముందు, భోజనం చేసిన తర్వాత ప్రతి ఒక్కరూ విద్యార్థి తప్పనిసరిగా చేతుల పరిశుభ్రత పాటించాలన్నారు. తద్వారా మీరు ఆరోగ్యంగా ఉండటం వల్ల మీ కుటుంబాన్ని కూడా ఆరోగ్యంగా ఉంచుకోవడానికి వీలు పడుతుందన్నారు. కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.శివ పార్వతి, మండల విస్తరణ అధికారి జె రవికుమార్, స్వచ్ఛ భారత్ మిషన్ మండల రిసోర్స్ కో-ఆర్డినేటర్ డి.శ్రీనివాసరావు, ఇంచార్జ్ ప్రతిపాడు పంచాయతీ కార్యదర్శి షేక్ ఖాజా, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

తెనాలి వాసులకు అబ్దుల్ కలాం జాతీయ పురస్కారాలు

మురళీకాంత్ వి దాసరి · వేజెళ్ల ఉమామహేశ్వర్ · మొవ్వా సత్యనారాయణ · రాయపాటి శివనాగేశ్వరరావు

విశాలాంధ్ర-తెనాలి : భారతరత్న డాక్టర్ ఏపిజె అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకుని పట్టణానికి చెందిన నలుగురు ప్రముఖులకు సదరన్ ప్రైవేట్ లెక్చరర్స్, టీచర్స్ ఆర్గనైజేషన్ (ఎస్.పి.ఎల్.టి.వో) సంస్థ వారు డాక్టర్ ఏపీజె అబ్దుల్ కలాం జాతీయ ప్రతిభా పురస్కారాలను ప్రకటించారు. ఈ విషయాన్ని సంస్థ గౌరవ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ కె.ఎస్. లక్ష్మణరావు, వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ పి.నాగయ్య లిఖితపూర్వకంగా తెలియజేశారు. గతేడాది స్వర్ణోత్సవాలు జరుపుకున్న నెహ్రూనికేతన్ విద్యాసంస్థ నిర్వాహకుడు మురళీకాంత్ వి దాసరిని ఉత్తమ మేనేజింగ్ డైరెక్టర్‌గా ఎంపిక చేశారు. మురళీకాంత్ బిట్స్ పిలానీలో ఎంటెక్ పూర్తి చేసి అదే కళాశాలలో అనేక సంవత్సరాల పాటు అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేశారు. పిల్లల మానసిన శాస్త్రంలో ఢిల్లీలో ప్రత్యేక శిక్షణ పొందడంతో పాటు సహాయ ఆచార్యుడిగా, నెహ్రూనికేతన్ విద్యాసంస్థ డైరెక్టర్‌గా సేవలు అందిస్తున్నారు. పురస్కారాన్ని అందుకోనున్న మరో వ్యక్తి విశ్రాంత ఉపాధ్యాయుడు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత వేజంల్ల ఉమామహేశ్వర్, మొవ్వా సత్యనారాయణలకు సేవారంగంలో ఈ పురస్కారాన్ని అందిస్తున్నారు. ఉమామహేశ్వర్ తన తండ్రి వెంకటసుబ్బారావు స్మారక ట్రస్టును ఏర్పాటు చేసి రూ. 20 లక్షల సొంత డబ్బుతో ఆయన పేరుతో బి.సి. కాలనీలో పాఠశాల భవనాన్ని నిర్మించి పురపాలక సంఘానికి అప్పగించారు. ప్రస్తుతం ఈ పాఠశాలలో 80 మంది పిల్లలు విద్యాభ్యాసం చేస్తున్నారు. మరో వ్యక్తి విశ్రాంత ఉపాధ్యాయుడు మొవ్వా సత్యనారాయణ తన భార్య విజయలక్ష్మి స్మారకార్థం పురపాలక సంఘ బాలికోన్నత పాఠశాలలో ఒక భవనాన్ని నిర్మించారు. ప్రభుత్వ పాఠశాలల్లో టెన్త్ విద్యాభ్యాసం చేసి 550కు పైగా మార్కులు సాధించిన ప్రతి విద్యార్థికి రూ. 5 వేల నగదుతో ప్రముఖుల చేతులమీదుగా ప్రతీ ఏడాది సత్కరిస్తున్నారు. ఈ కార్యక్రమాల కోసం ఇప్పటికి రూ. 30 లక్షల వరకు సొంత డబ్బును ఖర్చు చేశారు. పురస్కారాన్ని అందుకోబోతున్న మరో వ్యక్తి విశ్రాంత ఉపాధ్యాయుడు రాయపాటి శివనాగేశ్వరరావు జిల్లా సైన్స్ ఆఫీసర్‌గా పనిచేశారు. రిసోర్స్ పర్సన్‌గా ఇప్పటికీ కొనసాగుతున్నారు. యూట్యూబ్ ఛానల్ ద్వారా సైన్స్ విజ్ఞానాన్ని పిల్లలకు అందిస్తున్నారు. వీరి యూట్యూబ్ ఛానల్‌ను ఇప్పటి వరకు కోట్లాది మంది వీక్షించగా నాలుగు లక్షల మంది సబ్‌స్క్రైబ్ చేసుకున్నారు. వీరందరి సేవలను గుర్తించి ప్రకటించిన అబ్దుల్ కలాం జాతీయ ప్రతిభా పురస్కారాన్ని ఈ నెల 20వ తేదీ ఆదివారం గుంటూరు ఏ.సి. కళాశాలలో జరిగే కార్యక్రమంలో ఎస్.పి.ఎల్.టి.వో గౌరవాధ్యక్షుడు, ఎమ్మెల్సీ కె.ఎస్. లక్ష్మణరావు చేతులమీదుగా అందిస్తారని నిర్వాహకులు తెలియజేశారు.

హామీలు నెరవేరుస్తున్న పెమ్మసాని

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన ప్రతీ హామీని నెరవేర్చేందుకు కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ నిరంతరం శ్రమిస్తున్నారని జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. పెమ్మసాని చంద్రశేఖర్ విజ్ఞప్తి మేరకు గుంటూరు శంకర్ విలాస్ రైల్వే వంతెన విస్తరణకు అనుమతులిస్తూ కేంద్రమంత్రి నితిన్ గడ్కరి 98 కోట్ల నిధులు విడుదల చేయటం పట్ల అయన హర్షం వ్యక్తం చేశారు. ఈ వంతెన నిమిత్తం కేంద్రమంత్రులతో , రైల్వే అధికారులతో పలు దఫాలుగా చర్చలు జరిపి అనుమతులు తెచ్చిన పెమ్మసాని చిత్రపటానికి మంగళవారం శ్రీనివాసరావుతోటలో కూటమి నేతలు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో కూటమి నేతలు ధరణి, బండారు రవీంద్ర, మెహబూబ్ భాష, మాదాసు శేఖర్, రాజశేఖర్, చింతకాయల సాయి తదితరులు పాల్గొన్నారు.

వార్డులో అధికారుల పర్యటన

విశాలాంధ్ర-తాడేపల్లి : మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని తాడేపల్లి సీతానగరం 20వ వార్డులో మంగళవారం సాయంత్రం డి.ఈ రాము, అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా వార్డులోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వార్డులోని సమస్యలను టీడీపి ఎస్.టి సెల్ మంగళగిరి నియోజకవర్గ అధ్యక్షులు ఇట్టా భాస్కర్, పైపులైన్లు, డ్రైనేజీ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని డిఈ రాము హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఈలు పవన్ కుమార్, అనూష, సిబ్బంది, స్థానికులు కిరణ్, రాము మాస్టర్, కుంభ కన్నారావు, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పొలం పిలుస్తోంది..

విశాలాంధ్ర, తెనాలి : జగ్గడిగుంటపాలెం, బుర్రిపాలెం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం జరిగింది. లామ్‌ఫామ్ శాస్త్రవేత్త డాక్టర్ యం.రత్నం ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడుతూ వరిలో వస్తున్న చీడపీడలను గురించి వివరించారు. సేంద్రీయ వ్యవసాయం గురించి తెలిపారు. మండల వ్యవసాయాధికారి జి.ప్రేమ్‌సాగర్ మాట్లాడుతూ రైతుసేవా కేంద్రాల్లో ఈ కర్షక పంట నమోదు వివరాలు ఈ నెల 16వ తేదీ వరకు లిస్టులు రైతుసేవా కేంద్రాల్లో పెడతారని చెప్పారు. విఎఎలు నీలవేణి, గోపినాధ్, మోహన్, రైతులు పాల్గొన్నారు.

విద్యార్థి చదువుకు ప్రోత్సాహం

విశాలాంధ్ర-దాచేపల్లి: డిగ్రీ చదువుతున్న ఓ విద్యార్థి ఉన్నత చదువు కోసం వారధి ఫౌండేషన్ అధ్యక్షుడు, స్థానిక ఎస్సీ కాలనీలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు తగరం ఆనంద్ కుమార్ మంగళవారం రూ.20వేలు ఆర్థిక సాయం చేశారు. గుత్తికొండ ప్రాంతానికి చెందిన ఓ చర్చి పాస్టర్ కుటుంబం ఆర్థికంగా ఇబ్బంది పడుతోంది. దాంతో ఆయన కుమార్తె ఉన్నత చదువుకు ఆటంకం కలగకుండా తన వంతుగా సాయం అందజేశారు. ఆయనతో పాటు ఇరికేపల్లి తెలుగు బాప్టిస్టు చర్చి పాస్టర్ తగరం ప్రేమయ్య తదితరులు ఉన్నారు.

నవ సమాజ నిర్మాణానికి కృషి చేయాలి

విశాలాంధ్ర-దాచేపల్లి: పాఠశాల దశ నుంచే నైతిక విలువలను పెంపొందించుకుంటూ నవ సమాజ నిర్మాణం కోసం ఇప్పటి నుంచే బాటలు వేయాలని చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ రాంబాబు విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ బ్యాంకు దాచేపల్లి బ్రాంచి ఆధ్వర్యంలో జాగరూకత అవగాహన వారోత్సవాలను మంగళవారం ముత్యాలంపాడు ఉన్నత, ప్రాథమిక పాఠశాలల క్రీడా ప్రాంగణంలో నిర్వహించారు. సభలో రాంబాబు మాట్లాడారు. అనంతరం వివిధ రకాల మొక్కలు నాటారు. మ్యాజిక్ షో విద్యార్థులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో బ్యాంకు విజిలెన్స్ ఆఫీసర్ విజయకుమార్, బ్యాంకు రీజనల్ మేనేజర్ శ్రీనివాస్, బ్రాంచి మేనేజర్ వీవీ ప్రసాద్, రెండు పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కార్మికులకు యూనిఫామ్స్ పంపిణీ

విశాలాంధ్ర-వినుకొండ: రోటరీ క్లబ్ అఫ్ గ్రేటర్ వినుకొండ ఆధ్వర్యంలో మునిసిపల్ కార్మికులకు రెండు వందల మందికి రూ.20వేలు విలువ చేసే యూనిఫామ్స్ అందజేశారు. మునిసిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్ చేతుల మీదగా డ్రెస్సులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోటరీ క్లబ్ సభ్యులు సమాజం అభివృద్ధికి చేస్తున్న స్వచ్ఛంద కార్యక్రమాలను ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో రోటరీ ప్రెసిడెంట్ జి.శ్రీకాంతరెడ్డి, సెక్రటరీ ఏరువ వెంకటనారాయణ, ట్రెజరర్ ఎస్.కె మస్తాన్, మాజీ ప్రెసిడెంట్లు ముత్తినేని గిరిబాబు చిరుమామిళ్ల కోటేశ్వరరావు, అలా శ్రీనివాసరావు, బత్తుల శ్రీనివాసరావు, సాధినేని శ్రీనివాసరావు, జి.నాగరాజు, పెనుగొండ రాజేష్, మాదాల హనుమంతరావు, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

అధిక వర్షాలలో సస్యరక్షణ

విశాలాంధ్ర-యద్దపాడు: అధిక వర్షాల నేపథ్యంలో పలు పైర్లలో సస్యరక్షణ చర్యలను యద్దపాడు వ్యవసాయ శాఖాధికారి సిహెచ్ సరిత వివరించారు. మండలంలోని జాలది,జగ్గాపురం, తదితర గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ప్రత్తిలో కాయ కుళ్లు తెగులుకు కార్బ0డిజం, లేదా మెంకో జబ్ లు 1లీటరు నీటికి 2 గ్రాముల చొప్పున, లేదా బ్లై టాక్స్ 3 గ్రాముల మందు 1 లీటర్ నీటిలో కలిపి పిచికారీ చెయ్యాలని సూచించారు. గులాబీ రంగు పురుగు, తదితర చీడపీడలను ఎదుర్కొనటంలో మెళుకువలు వివరించారు. కాగా డ్రిప్, స్ప్రింకలర్ పైపులు త్వరలో అందించాలని రైతులు కోరారు.

నవతరానికి స్ఫూర్తి అబ్దుల్ కలాం

విశాలాంధ్ర-రెంటచింతల : సామాన్య కుటుంబంలో జన్మించి, అత్యున్నత శిఖరాలను అధిరోహించిన డాక్టర్ అబ్దుల్ కలాం జీవితం నవతరానికి స్ఫూర్తి అని కన్నెగంటి హనుమంతు సేవా సంఘం నిర్వాహకులు నారాయణపురం శ్రీనివా సరావు అన్నారు. అబ్దుల్ కలాం 93వ జయంతి స్థానిక ఏపీ గిరిజన సంక్షేమ బాలుర పాఠశాలలో ప్రిన్సిపల్ ఎస్. మోహన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వయం కృషి, స్వీయ ప్రతిభతో ఒక సామాన్యుడు, అసామాన్యుడు కాగలరని కలాం నిరూపించారన్నారు. అలాగే ఒక పేపర్ బాయ్ శాస్త్రవేత్త కాగలడని, రామేశ్వర్ నుంచి రాష్ట్రపతి భవన్ వరకు వెళ్లగలడని నిరూపించారన్నారు. కలలు కనండి.. వాటిని సాకారం చేసుకోండి అన్న కలాం సందేశం యువతకు తారక మంత్రం అన్నారు. దేశ రక్షణ వ్యవస్థకు అణుశక్తిని జోడించిన మిసైల్ మ్యాన్ అబ్దుల్ కలాం క్షిపణి శాస్త్ర విజ్ఞాన రంగంలో చేసిన సేవలు చిర స్మరణీయ మన్నారు. ఏపీ మోడల్ స్కూల్ ఉపాధ్యాయుడు గోరంట్ల లింగయ్య మాట్లాడుతూ ప్రజల రాష్ట్రపతిగా గుర్తింపు పొందిన అబ్దుల్ కలాం తన జీవితంలో ఎక్కువ సమయం విద్యార్థులను సరైన మార్గంలో నడిపించేందుకు అంకితం చేశారన్నారు. ప్రిన్సిపల్ ఎస్.మోహన్ మాట్లాడుతూ బహుముఖ ప్రజ్ఞాశాలి అబ్దుల్ కలాం శాస్త్రవేత్తగా, రాష్ట్రపతిగా, సామాజికవేత్తగా, మానవతావాదిగా ప్రపంచానికి విలువైన సేవలు అందించారన్నారు. కార్యక్రమంలో పలువురు పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

చేతుల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

విశాలాంధ్ర-శావల్యాపురం: చేతులు పరిశుభ్రంగా ఉంచుకుంటేనే మనం ఆరోగ్యంగా ఉంటామని ప్రధానోపాధ్యాయులు బిళ్ళా రాజా రమేష్ అన్నారు. మండలంలోని తుమ్మలకుంట మండల పరిషత్ పాఠశాలలో ప్రపంచ చేతుల పరిశుభ్రత దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు చేతులు ఎలా పరిశుభ్రంగా ఉంచుకోవాలి, పరిశుభ్రంగా ఉంచుకోకుంటే ఏ విధంగా క్రిములు శరీరంలోనికి ప్రవేశిస్తాయన్న దానిపై విద్యార్థులకు అవగాహన కల్పించి, అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ చేతులను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా అంటువ్యాధుల బారిన పడకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చన్నారు. ఆరోగ్యంగా ఉండాలంటే భోజనం ముందు, తర్వాత చేతులను పరిశుభ్రం చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఆశావర్ పాల్గొన్నారు.

అంబరాన్నంటిన పల్లె పండగ

విశాలాంధ్ర-దాచేపల్లి: ప్రభుత్వం చేపట్టిన పల్లె పండగ సంబరాలు గ్రామీణ మండలంలోని తక్కెళ్ళపాడు, కేసానపల్లిలో అంబరాన్నంటాయి. దీనిలో భాగంగానే కేసానపల్లిలో రూ.45 లక్షలు , తక్కెళ్ళపాడు లో రూ.15 లక్షలతో చేపట్టిన సిమెంట్ రోడ్ల నిర్మాణ పనులకు గాను గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు శంఖుస్థాపన చేశారు. అదేవిధంగా రెండు గ్రామాల్లో కూడా రూ.4.60 లక్షలతో రెండు మినీ గోకులాలు నిర్మించనున్నారు. తొలుత పార్టీ శ్రేణులు పూల జల్లులు, డప్పు వాయిద్యాలతో ఆయనకు ఘన స్వాగతం పలికారు. వివిధ శాఖల అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అబ్దుల్ కలాం ఆశయాలతో ముందుకు నడుద్దాం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-మాచర్ల: మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం ఆశయాలు నేటి తరానికి ఆదర్శమని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మా రెడ్డి అన్నారు. అబ్దుల్ కలాం సేవా సమితి నిర్వాహకులు షేక్ పాషావలి ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన కలాం 93వ జయంతి కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా కలాం విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ గర్వపడేలా అబ్దుల్ కలాం రక్షణ రంగంలోనూ, అంతరిక్ష పరిశోధనలో పొరుగు దేశాలు గర్వపడేలా ప్రతిభను కనబరిచిన మహనీయుడు అబ్దుల్ కలాం అన్నారు. ఆయన ఆశయాలతో యువత ముందుకు వెళ్లాలని కోరారు. మహనీయుని పుట్టినరోజునే అంతర్జాతీయ విద్యార్థి దినోత్సవంగా భారత ప్రభుత్వం ప్రకటించడం గర్వించదగ్గ విషయమన్నారు. టిడిపి నాయకులు యనమల కేశవరెడ్డి, కొమెరా దుర్గారావు, కంభంపాటి అనిల్ కుమార్, కజ్జం సైదయ్య, డీఈవో గాదె రామకృష్ణ, పఠాన్ నాగూర్ వలి, శివ భాస్కర్, ఒర్సుగంటి చెన్నకేశవరావు, మేడం శివనాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కుంగిపోయిన రైల్వే ట్రాక్

విశాలాంధ్ర-పొన్నూరు: మాచవరం వద్ద రైల్వే ట్రాక్ కుంగిపోయింది. దీంతో విజయవాడ-చెన్నై మార్గంలో రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. తిరుపతి-సికింద్రాబాద్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌కు సైతం ఇబ్బందులు ఎదురయ్యాయి. స్పందించిన అధికారులు వెంటనే రైలును వెనక్కి మళ్లించి అప్పికట్ల రైల్వే స్టేషన్లో నిలిపివేశారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

మరో నలుగురికి గాయాలు

విశాలాంధ్ర-దాచేపల్లి: గుంటూరు నుంచి విజయవాడ వెళ్ళే మార్గంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో దాచేపల్లి నగర పంచాయతీ పరిధిలోని నారాయణపురానికి చెందిన ఓ మహిళ మృతి చెందడంతో పాటు మరో నలుగురికి స్వల్ప గాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. దసరా పండగ నేపథ్యంలో దాచేపల్లి, నారాయణపురం ప్రాంతాలకు చెందిన కొంతమంది కనకదుర్గ అమ్మవారి మాల ధరించారు. వారిలో నలుగురు కలిసి ఆ మాల తీయడానికి శనివారం రాత్రి కారులో విజయవాడ అమ్మవారి ఆలయానికి వెళ్తున్నారు. మార్గ మధ్యంలో నంబూరు అడ్డరోడ్డు వద్ద డివైడరును ఢీకొన్న ఆ కారు పల్టీలు కొట్టుకుంటూ రోడ్డు పక్కన బోల్తా పడింది. అందులో ఉన్న అంకమ్మ (42)కు తీవ్ర గాయాలయ్యాయి. డ్రైవరు సహా మిగతా నలుగురికి స్వల్ప గాయాలయ్యాయి. అంకమ్మను మంగళగిరి, గుంటూరులోని ఆసుపత్రులకు తీసుకెళ్ళి వైద్యం చేయించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. ఆదివారం మృతి చెందడంతో సోమవారం గుంటూరు ప్రభుత్వాసుపత్రిలో పంచనామా నిర్వహించారు. అక్కడి పోలీసుల కేసు ప్రక్రియ పూర్తి చేసుకున్న అనంతరం మృతదేహాన్ని మంగళవారం దాచేపల్లి తీసుకొచ్చి అంత్యక్రియలు చేశారు. ఫ్యాన్సీ వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న అంకమ్మకు ఇద్దరు సంతానం. వారిలో కుమార్తె సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ ఉద్యోగం చేస్తోంది. కుమారుడు ఆమె చేసే వ్యాపారంలో తోడుగా ఉంటున్నాడు. తల్లితో పాటు కారులో వెళ్తున్న ఇతనికి కూడా స్వల్ప గాయాలయ్యాయి. కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న ఆమెను మృత్యువు తీసుకెళ్ళడంతో పిల్లలు, బంధువులు, కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. నగర పంచాయతీ పరిధిలోని ఫ్యాన్సీ వ్యాపారులు తొలుత ఆమె మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

ఘనంగా గ్లోబల్ హ్యాండ్ వాష్ డే

విశాలాంధ్ర-వినుకొండ రూరల్: గ్లోబల్ హ్యాండ్ వాష్ డే(ప్రపంచ చేతుల పరిశుభ్రత దే) సందర్భంగా మండల కార్యాలయం నందు నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీవో పి.పుట్టారెడ్డి పాల్గొని హ్యాండ్ వాష్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రతిజ్ఞ చేయించడం, చేతులు పరిశుభ్ర చేసుకోవడం 7 స్టెప్పులు సిహెచ్ఓ ఝాన్సీ లక్ష్మీ ప్రాక్టికల్‌గా వివరించారు. స్వచ్ఛభారత్ కోఆర్డినేటర్ ప్రభాకర్ రావు మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం, మన ఆరోగ్యం మన చేతుల్లోనే, చేతుల శుభ్రత ఆరోగ్య భద్రత అంటూ నినాదాలు చేస్తూ ప్రతిజ్ఞ చేయించారు. ఏపీ మోడల్ స్కూల్, ఎంపీపీ స్కూల్ చీకటీగలపాలెం విద్యార్థిని విద్యార్థులు, ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ జి.విజయ లక్ష్మి, ఈవోపిఆర్‌డి సుందర రెడ్డి సూపరింటెంట్ రవి, మండల ఆఫీస్ సిబ్బంది, పంచాయితీ కార్యదర్శులు, ఝాన్సీ లక్ష్మి, టీచర్స్ పద్మావతి, సుబ్బాయమ్మ, హైమారావ్, కాసిం పీరా, చిన్న పాపారావు, అంగన్వాడి వర్కర్స్ సుధా, కరిమున్ పాల్గొన్నారు.

చేతుల శుభ్రతతోనే ఆరోగ్యం

విశాలాంధ్ర-నూజెండ్ల: సంపూర్ణ ఆరోగ్యం కోసం చేతులను శుభ్రంగా కడుకోవాలని స్వచ్ఛభారత్ మండల రిసోర్స్ సమన్వయకర్త కంచర్ల సుబ్బరామయ్య అన్నారు. అంతర్జాతీయ చేతుల పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని ములకలూరు పువ్వాడ గ్రామ సచివాలయ పరిధిలోగల పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రిసోర్స్ కోఆర్డినేటర్ మాట్లాడుతూ పాఠశాలలోనే ఉపాధ్యాయులు, అంగన్వాడీ కార్యకర్తలు, వైద్య సిబ్బంది, వెలుగు సిబ్బంది, విద్యార్థులందరి చేత చేతులను సబ్బుతో కడిగించి చేతుల పరిశుభ్రత గురించి అవగాహన కల్పించారని తెలిపారు. చేతులను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఎన్నో ప్రాణాంతకమైన వ్యాధులను నివారించుకోవచ్చు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కె.వి.కృష్ణారావు, ఏఎన్ఎం కుమారి, ఉపాధ్యాయులు గంగాధర్ తిలక్, శ్రీనివాస్ నాయక్, గోపికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

విశాలాంధ్ర- దుర్గి: పల్లె-పండుగ పంచాయతీ వారోత్సవాల్లో భాగంగా మంగళ వారం మండల పరిధిలోని తేరాల, పోలే పల్లి, ఆత్మకూరు గ్రామ పంచాయతీల్లో సిసి రోడ్లు నిర్మాణాలకు దుర్గి మండల పరిషత్ అధ్యక్షులు యేచూరి సునీత సాయి శంకర్, మండల పార్టీ కన్వీనర్ దుర్గెం పూడి జానకి రామయ్య మంగళవారం శంకుస్థాపన చేశారు. తేరాల రూ.10లక్షలు, పోలేపల్లి రూ.5 లక్షలు, ఆత్మకూరు రూ.5లక్షలు మొత్తం రూ.20 లక్షల రూపాయలు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో సిసి రోడ్లు, సిసి డ్రైయిన్స్‌కు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో దుర్గి మండల ఏవో శివప్రసాద్, ఆయా గ్రామ పెద్దలు, ఏఈ పీఆర్ హనుమంతరావు, ఏపీవో గంగనబోయిన చిన్న వెంకటేశ్వర్లు, అధికారులు పాల్గొన్నారు.

నేటి నుంచి స్పెషల్ శానిటేషన్ డ్రైవ్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో బుధవారం నుండి 90 రోజుల స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ చేపట్టనున్నామని, అందుకు తగిన విధంగా స్పెషల్ అధికారుల ఆధ్వర్యంలో ప్రజారోగ్య కార్మికులను ప్రాంతాలు, గృహాల వారీగా రేషనలైజేషన్, మ్యాపింగ్ చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు ప్రజారోగ్య అధికారులను ఆదేశించారు. మంగళవారం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో అదనపు కమిషనర్, డిప్యూటీ కమిషనర్లు, స్పెషల్ శానిటేషన్ పర్యవేక్షణ అధికారులు, ప్రజారోగ్య అధికారులతో 90 రోజుల స్పెషల్ డ్రైవ్ పై సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 90 రోజుల స్పెషల్ యాక్షన్ ప్లాన్ ద్వారా నగరంలో పారిశుధ్యంలో మార్పు కనిపించేలా ప్రతి ఒక్కరూ అంకిత భావంతో కృషి చేయాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కమిషనర్ సిహెచ్.ఓబులేసు, డిప్యూటీ కమిషనర్లు సిహెచ్.శ్రీనివాస్, డి.శ్రీనివాసరావు తదితర అధికారులు పాల్గొన్నారు.

చేతులు పరిశుభ్రతపై అవగాహన

విశాలాంధ్ర-చిలకలూరిపేట : అంతర్జాతీయ చేతుల పరిశుభ్రత దినం (గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే) అక్టోబర్ 15 పురస్కరించుకొని చిలకలూరిపేట పట్టణంలో డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మునిసిపల్ ప్రాథమిక పాఠశాల యందు విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు చేతులు పరిశుభ్రతపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఉదయం పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో హెచ్ఎంకే సుధ మాట్లాడుతూ శరీరంలో నులి పురుగుల నివారణకు చేతుల పరిశుభ్రతే మందు అన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం ద్వారా అనేక వ్యాధులు రాకుండా కాపాడుకోవచ్చని, భోజనానికి ముందు టాయిలెట్స్ వాడిన తర్వాత చేతులు సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలని సూచించారు. అనంతరం పాఠశాల ఆవాస ప్రాంతం యందు విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల పేరెంట్స్ కమిటీ సభ్యులు పాఠశాల ఉపాధ్యాయులు పోటు శ్రీనివాసరావు, ఏ.నీలిమ, ఎన్.అంజుమ్మ, ఆశా వర్కర్ యన్ రాజేశ్వరి, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

యువతకు అబ్దుల్ కలాం జీవితం స్ఫూర్తి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: ఈ పోటీ ప్రపంచంలో యువత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాంను స్ఫూర్తిగా తీసుకుంటే, ఏ రంగంలోనయిన విజయం తథ్యం అని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళ మాధవి తెలిపారు. మంగళవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో అబ్దుల్ కలాం జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవి, అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఎన్డీయే ప్రభుత్వానికి ధన్యవాదాలు

గుంటూరు నగరానికి ప్రధాన రహదారిగా ఉన్న శంకర్ విలాస్ బ్రిడ్జి విస్తరణ పనులకు కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్ర శేఖర్ కృషితో రూ.98 కోట్లు మంజూరు చేసిన కేంద్ర ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు మాధవి తెలిపారు.

పెమ్మసానికి కృతజ్ఞతలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు ప్రజలకను సహకారం చేసిన కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌కి నగర టీడీపీ అధ్యక్షులు డేగల ప్రభాకర్ మంగళవారం ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యా, వైద్య రంగంలో పాటు సమగ్ర అభివృద్ధిపై పెమ్మసాని దృష్టిపెట్టారని పేర్కొన్నారు. నాలుగు లైన్ల విస్తరణతో శంకర్ విలాస్ రైల్వే ఓవర్ వంతెన నిర్మాణ పనులకు రూ.98 కోట్లు కేంద్రం నుంచి సాధించిన ఘనుడు పెమ్మసాని అని కొనియాడారు.

బహుముఖ ప్రజ్ఞాశాలి అబ్దుల్ కలాం

జయంతి వేడుకల్లో డాక్టర్ అరుణ, డాక్టర్ ఉమా శంకర్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : దివంగత మాజీ రాష్ట్రపతి, మిసైల్ మ్యాన్, భారతరత్న అవార్డు గ్రహీత ఏపీజే అబ్దుల్ కలాం మనదేశంలో జన్మించడం ప్రతి పౌరుడికి గర్వ కారణమని మాజీమంత్రి డాక్టర్ అరుణ, ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ శనక్కా యల ఉమా శంకర్ కొనియాడారు. అహల్యా నర్సింగ్ ప్రాంగణం నందు అబ్దుల్ కలాం 93వ జయంతి వేడుకలు డాక్టర్ ఉమా శంకర్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు హాస్పిటల్ సిబ్బందితో కలిసి అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ అబ్దుల్ కలాం బహుముఖ ప్రజ్ఞాశీలి అని ప్రశంసించారు. రచయితగా, గొప్ప శాస్త్రవేత్తగా, రాష్ట్రపతిగా దేశానికి ఎన్నో సేవలం దించిన మహనీయులు అని కొనియాడారు. పేపర్ బాయ్ నుంచి శాస్త్రవేత్తగా.. రాష్ట్రపతి స్థాయి వరకు ఎదగడం గొప్ప విషయమన్నారు. 'కలలు కనండి..వాటిని నిజం చేసుకోండి' అంటూ యువతకు ఇచ్చిన సందేశం ఇప్పటికీ ఒక ట్రెండ్ సెట్టర్‌గా ప్రచారంలో ఉన్నట్లు తెలి పారు. అబ్దుల్ కలాం నిరంతర శ్రమ తో ఉన్నత శిఖరాలు అధిరోహించి, దేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటారన్నారు. దేశం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన అబ్దుల్ కలాం జీవితం ఎల్లప్పుడూ దేశ ప్రజలకు స్ఫూర్తిదా యకం అని పేర్కొన్నారు. డాక్టర్ శనక్కాయల రాజ కుమారి, బీజేపీ 6వ మండల అధ్యక్షులు సురేష్ కుమార్ జైన్, మెడికల్ రిప్రజెంటేటివ్స్ పాల్గొన్నారు.

వరదబాధితుల సహాయార్థం విరాళం

విశాలాంధ్ర-పెదకూరపాడు : వరద బాధితుల సహాయార్థం పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ కు 20వేల రూపాయల చెక్కును అందించారు. మండల పరిధిలోని బుచ్చయ్యపాలెం గ్రామానికి చెందిన పరుచూరి శ్రీనివాసరావు చిరు వ్యాపారి. పెదకూరపాడులో ద్విచక్ర వాహనం పైన గ్రామాల్లో తిరుగుతూ బియ్యం టిక్కీలు అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్నారు. తనకున్నంతలో ఆపదలో ఉన్నవారికి తన వంతు సహకారాన్ని అందించడం కోసం ముందుకు వచ్చి 20 వేల రూపాయలు వరద బాధితులకు అందించిన శ్రీనివాసరావు అభినందనీయులని పలువురు కొనియాడారు. మాజీ సర్పంచ్ పరుచూరి పూర్ణచంద్రరావు బెల్లంకొండ రాంగోపాలరావు అత్తిమల్ల రమేషు పి బాలయ్య సర్పంచ్ గుడిపూడి రాజు పాల్గొన్నారు.

వైకాపా నాయకులెవరూ తప్పించుకోలేరు: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-యడ్లపాడు : మండలంలోని చెంఘీజ్ ఖాన్‌పేట గ్రామంలో పల్లె పండగ కార్యక్రమంలో మంగళవారం చిలకలూరిపేట శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేతుల్లో అధికారం ఉంది కదా అని అయిదేళ్ల పాటు చేసిన అరాచకాల నుంచి వైకాపా నాయకులెవరూ తప్పించుకోలేరని హెచ్చరించారు. నాటి దాడులు, దుర్మార్గాలపై ఇప్పుడు సీఐడీ నమోదు చేస్తున్న కేసులతో కొన్ని రోజులుగా వారి వెన్నుల్లో వణుకు పుడుతోందన్నారు. టీడీపీ కేంద్రం కార్యాలయం, చంద్రబాబు నివాసంపై దాడి, ఆయన అక్రమ అరెస్టు సందర్భంగానే నిప్పుతో ఆడుకోవద్దని హెచ్చరించామని, వారు ఇప్పుడా ఫలితాలనే అనుభవిస్తున్నారన్నారు. గ్రామంలో పలు అభివృద్ధి పనుల నిర్మాణాలకు భూమిపూజ, శంకుస్థాపనలు చేశారు. శిలాఫలకాలను ఆవిష్కరించారు. కొండవీడు మేజర్ కాల్వ పరిధిలోని రైతులు కాల్వలో నీరు అందటం లేదని, పూడిక, లీకేజీలు అవరోధంగా ఉన్నాయని, ప్రత్తిపాటికి విన్నవించారు. వెంటనే ఎన్నెస్పీడీఈకి ఫోన్ చేసి సమస్య తీవ్రతను ఎమ్మెల్యే ప్రత్తిపాటి వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో హేమలత దేవి, మండల టీడీపీ అధ్యక్షులు కామినేని సాయిబాబు, నాయకులు రాట్నాల బాబురావు, మద్దూరి శ్రీనివాసరెడ్డి, తోకల రాజేష్, ఇనాదుల ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

అబ్దుల్ కలాం జయంతి



విశాలాంధ్ర-దుగ్గిరాల : మండల కేంద్రమైన దుగ్గిరాల ఆలీనగర్‌లో భారత క్షిపణి పితామహుడు, భారతరత్న, డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. మహమ్మద్ ఈసూబ్,జున్ను ఖాన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అబ్దుల్ కలాం విగ్రహానికి మండల తెదేపా నాయకులు, ముస్లిం పెద్దలతో కలిసి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఉర్దూ పాఠశాలలో విద్యార్థులు సమక్షంలో కేకును కట్ చేసి125 మంది విద్యార్థులకు అవసరమైన నోటుబుక్స్, పెన్నులను పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలో రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి గూడూరు వెంకటరావు,పాఠశాల కమిటీ చైర్మన్ ఆశా,తాహసిల్దార్ ఐ.సునీత, పంచాయతీ కార్యదర్శి వివేకానంద,పాఠశాల ప్రధానోపాధ్యాయులు గయాసద్దవులా,పార్టీ నాయకులు వల్లూరు నరసింహారావు,దేవరపల్లి చంటి,గద్దె వాసు,కాకోతు దేవదాసు,నూకతోటి రవి,నాయుడు బాబురావు,నక్కు చిరంజీవి,షేక్ బాషా,షేక్ సుభాని, సాదిక్,ఎండి ఫిరోజ్,ముస్లిం పెద్దలు,యువకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

చిరస్మరణీయుడు అబ్దుల్ కలాం



విశాలాంధ్ర-గుంటూరు సిటీ: భారతదేశ మాజీ రాష్ట్రపతి, భారతరత్న ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా బుధవారం పెదనందిపాడు, శాఖా గ్రంథాలయం నందు అబ్దుల్ కలాం చిత్రపటానికి ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్ గేరా మోహనరావు, గ్రంథాలయ నిర్వాహకురాలు పి సుభాషిని తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్టీయూ నాయకులు గేరా మోహనరావు మాట్లాడుతూ ఏపీజే అబ్దుల్ కలాం తుది శ్వాస వరకు భారతమాత సేవలో తరించి, యువత భవిత కోసం తపించిన మహా మనిషి అని కొనియాడారు. గ్రంథాలయ నిర్వాహకురాలు పి సుభాషిని, విశ్రాంత ఉపాధ్యాయులు గారపాటి రమేష్, ఉపాధ్యాయులు జె శివయ్య, కట్టా ముత్తయ్య,జి మంజుల, మద్దిరాల బుజ్జి, తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

నాక్లయింటు అయిన ప్రస్తుతం, గుంటూరు సిటీ, మల్లికార్జున పేట 2వలైను, డోర్ నెం.7-17-307 కాపురస్తులు రత్నాకరం వెంకట సాయి సరోజ్ మనోహర్,S/o.అనంత కృష్ణ మోహన్ గారు No.Z3507752 గల పాస్ పోర్ట్ కలిగి ఉన్నారు.నాక్లయింటు ది.14-10-2024న ఆటో రిక్షాలో గుంటూరు బస్టాండ్ వద్ద ఉన్న ఆరెంజ్ ట్రావెల్ వద్దకు వెళ్ళి తరువాత తన ఒరిజినల్ పాస్‌పోర్టు పోయిన విషయం గమనించి. ఆ చుట్టు ప్రక్కల ఎంత ప్రయత్నించినా పాస్‌పోర్ట్ జాడ దొరకలేదు. ఎవరైనా నాక్లయింట్ యొక్క ఒరిజినల్ పాస్‌పోర్ట్‌ను కనుగొంటే,దయచేసి నాక్లయింట్‌కి(సెల్:8754577279) లేదా దిగువ కార్యాలయానికి అప్పగించండి.

కె. వి. శ్రీరామ్ సుబ్బారావు, అడ్వకేట్, 6/4 అరండల్ పేట, గుంటూరు. సెల్: 9849187315

నోటీసు

మహారాజశ్రీ గురజాల సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో

ఐ.పి. నెం. 44 / 2024

బిట్వీన్:

కరాలపాటి సుబ్బారావు. ....పిటీషనర్

మరియు

వందనపు లింగయ్య & 49 ఇతరులు ...రెస్పాండెంట్లు

1)వందనపు లింగయ్య,S/o.సత్యనారాయణ,గుండ్లపల్లి-పోస్ట్,నెకరికల్లు(మం),పల్నాడుజిల్లా, 2)నీరుమల్ల సురేష్,S/o.కోటేశ్వరరావు, గుత్తికొండ-గ్రామం, పిడుగురాళ్ల(మం), పల్నాడుజిల్లా, 3)కోట సత్యనారాయణ, S/o.గురవయ్య, C/o.కొత్త వెంకటేశ్వర్లు, గుత్తికొండ-పోస్ట్, పిడుగురాళ్ల(మం), పల్నాడు జిల్లా, 4)ముచ్చెర్ల జనార్ధనరావు,S/o.నాగేశ్వరరావు,R/o.చింతపల్లి,కారెంపూడి(మం),పల్నాడు-జిల్లా. 5)పాలడగు సత్యనారాయణ, S/o.సుబ్బయ్య, R/o.వెంకటేశ్వర అపార్ట్మెంట్, బజార్ ఎదురుగా 1వ గేటు, N.T.R దగ్గర స్టేడియం, లక్ష్మీ పురం, గుంటూరు,6)కందుకూరి సరోజిని, భర్త సైదయ్య, పిడుగురాళ్ల-పోస్ట్&మం,పల్నాడుజిల్లా,7)రెక్కల ఓబులరెడ్డి,S/o.హనిమిరెడ్డి,R/o.గాదెవారిపల్లె-గ్రామం, కారెంపూడి(మం),పల్నాడుజిల్లా,8)నీరుమళ్ళ కోటేశ్వరరావు,R/o.గుత్తికొండ,పిడుగురాళ్ల-పోస్ట్ &మం, పల్నాడుజిల్లా,9)కొత్త వెంకటేశ్వర్లు,S/o.గురువయ్య,R/o.గుత్తికొండ,పిడుగురాళ్ల(మం), పల్నాడుజిల్లా, 10)మిట్టపల్లి అమరేశ్వరరావు,S/o.శ్రీరాములు,R/o.చింతపల్లి కారెంపూడి(మం),పల్నాడుజిల్లా, 11)గజవల్లి శ్రీనివాసరావు, S/o.గురవయ్య,కిరాణాషాప్, రిక్షా సెంటర్, ప్రకాష్ నగర్, నరసరావుపేట టౌన్, పల్నాడుజిల్లా, 12) కందకూరి సైదయ్య, తండ్రి.సుబ్బారావు, పిడుగురాళ్ళ- పోస్ట్ & మండలం, పల్నాడు-జిల్లా,13)కలవల సుబ్బారావు, తండ్రి.గాలెయ్య రేమిడిచర్ల, బొల్లాపల్లి-మండలం, పల్నాడు-జిల్లా, 14)పోరెడ్డి బుచ్చిరెడ్డి, తండ్రి. రామలింగా రెడ్డి, గాదెవారిపల్లి- గ్రామం, కారెంపూడి-మండలం, పల్నాడు-జిల్లా, 15)గుండా వెంకటేశ్వర్లు, R/o.అడిగొప్పుల,దుర్గి-మండలం, పల్నాడు-జిల్లా,16)కొండపల్లి లచ్చయ్య,తండ్రి. పేరయ్య, R/o.ఓపిచెర్ల,కారెంపూడి,పల్నాడు-జిల్లా,17) షేక్ సైదావలి, తండ్రి. పెద మీరా,R/o.పేటసనేగండ్ల,కారెంపూడి-మండలం,పల్నాడు-జిల్లా,18)పాలడుగు వెంకటేశ్వర్లు, తండ్రి. సుబ్బయ్య, పేటసన్నెగండ్ల కారెంపూడి-మండలం, పల్నాడు-జిల్లా,19) చీతిరాల వెంకట సుబ్బారావు, తండ్రి. కృష్ణమూర్తి, R/o.కారెంపూడి-పోస్ట్&మండలం,పల్నాడు-జిల్లా,20)భవనారి రమేష్, తండ్రి. నరసింహారావు,R/o.కారెంపూడి-పోస్ట్&మండలం,పల్నాడు-జిల్లా,21)గుండా పూర్ణచంద్రరావు, తండ్రి. వెంకటరత్నం,R/o.కారెంపూడి-పోస్ట్&మండలం,పల్నాడు-జిల్లా,22)కొత్తూరి నాగేశ్వరరావు, తండ్రి. పుల్లయ్య, R/o.అడిగొప్పుల గ్రామం,దుర్గి-మండలం,పల్నాడు-జిల్లా, 23)కొండపల్లి శ్రీనివాసరావు, తండ్రి. పేరయ్య, R/o.ఒప్పిచెర్ల-పోస్ట్, కారెంపూడి-మండలం, పల్నాడు-జిల్లా,24)షేక్ పెద్ద మీరా, R/o. పేటసనేగండ్ల, కారెంపూడి-మండలం, పల్నాడు-జిల్లా, 25)వల్లంకొండ కోటయ్య,C/o.కజ్జం చిన ఆంజయేనులు,గాంధీ బొమ్మ సెంటర్ దగ్గర, కారెంపూడి-పోస్ట్ & మండలం, పల్నాడు-జిల్లా,26)వల్లంకొండ సురేష్, తండ్రి.సత్యనారాయణ,C/o.కట్టం చిన అంజయేనులు గాంధీ బొమ్మ సెంటర్ దగ్గర, కారెంపూడి-పోస్ట్ & మండలం, 27)కలవల వెంకటేశ్వర్లు, తండ్రి.కృష్ణమూర్తి, గాంధీ బొమ్మసెంటర్ దగ్గర, కారెంపూడి-పోస్ట్&మండలం,పల్నాడు-జిల్లా, 28)కొత్త శ్రీనివాసరావు,తండ్రి. సత్యనారాయణ, మెయిన్ రోడ్, సిమెంట్ షాప్, కారెంపూడి- పోస్ట్ &మండలం, పల్నాడు-జిల్లా, 29)కొత్తమాసు రామ్మోహన్‌రావు, తండ్రి. పేరయ్య,కారెంపూడి-పోస్ట్, కారెంపూడి(మం),పల్నాడు-జిల్లా,30)గజవల్లి రామారావు, తండ్రి. గుర్వయ్య, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దగ్గర, కారెంపూడి-పోస్ట్ &మండలం, పల్నాడు-జిల్లా, 31)కాసుల గురువులు,తండ్రి. గోవిందయ్య,కారెంపూడి-పోస్ట్ & మండలం, పల్నాడు-జిల్లా, 32)గుండా శ్రీనివాసరావు@బెల్లంకొట్టు శ్రీను,తండ్రి.పిచ్చయ్య, కారెంపూడిపోస్ట్&మండలం, పల్నాడు-జిల్లా. 33)గుండా సుబ్బారావు, తండ్రి.నర్సయ్య,పాత పోస్టాఫీసు లైన్,కారెంపూడిపోస్ట్ & మండలం, పల్నాడు-జిల్లా, 34)గుండా పవన్ కుమార్, తండ్రి .సుబ్బారావు,పాత పోస్టాఫీసు లేన్ దగ్గర, కారెంపూడి-పోస్ట్ & మండలం, పల్నాడు-జిల్లా,35)పొట్టుమూర్తి పిచ్చాదేవి,తండ్రి.గుండా సుబ్బారావు, పాత పోస్టాఫీసులేన్ దగ్గర,కారెంపూడి-పోస్ట్&మండలం,పల్నాడు-జిల్లా,36)కొత్త సత్యవతి,భర్త.సత్యనారాయణ, C/o.చింతా చిన శింబులింగం బజార్, కారెంపూడి-పోస్ట్ & మండలం, పల్నాడు-జిల్లా, 37)సూరె నాగమణి,భర్త, శ్రీనివాసరావు, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎదురు, క్లాత్ షాప్, కారెంపూడి- పోస్ట్ & మండలం, పల్నాడు-జిల్లా,38)కజ్జం ఆంజనేయులు, తండ్రి.గురవయ్య, కిరణా దుకాణం, గాంధీ బొమ్మ సెంటర్ దగ్గర,కారెంపూడి-పోస్ట్ & మండలం, పల్నాడు-జిల్లా, 39)కజ్జం చిన ఆంజనేయులు, తండ్రి.గురవయ్య, గాంధీ బొమ్మ సెంటర్ దగ్గర, కారెంపూడి-పోస్ట్ & మండలం, పల్నాడు-జిల్లా, 40)కజ్జం హనుమంత రావు,తండ్రి.గురవయ్య, గాంధీ బొమ్మ సెంటర్ దగ్గర, కారెంపూడి- పోస్ట్ & మండలం, పల్నాడు- జిల్లా, 41)సాగి శివ సంకల్పమణి కంట ప్రసాద్ శాస్త్రి, తండ్రి.ఆంజనేయులు, పూజారి, వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం, మెయిన్ రోడ్, కారెంపూడి-పోస్ట్&మండలం, పల్నాడు-జిల్లా, 42)పోలూరి మహేష్, తండ్రి.గోపాలరావు,C/o.కాసుల శ్రీనివాసరావు,కారెంపూడి- పోస్ట్ & మండలం, పల్నాడు-జిల్లా, 43)కజ్జం నాగభూషణం, తండ్రి.వెంకట నరసింహం, సత్యనారాయణ హాస్పిటల్ దగ్గర, కారెంపూడి-పోస్ట్ & మండలం, పల్నాడు-జిల్లా, 44)కలవల శ్రీనివాసరావు, తండ్రి.కృష్ణమూర్తి, సినిమాహాల్ సెంటర్, కారెంపూడి-పోస్ట్&మండలం, పల్నాడు-జిల్లా. 45)సూరె ప్రసాద్‌రావు, తండ్రి. ఆంజనేయులు, శరవణ అపార్టమెంట్, కారెంపూడి-పోస్ట్ & మండలం,పల్నాడు-జిల్లా, 46)ఏచూరి ఫణీంద్ర, తండ్రి. సర్వేశ్వరరావు, చింత చిన సెంబులింగం బజార్, కారెంపూడి పోస్ట్ & మండలం, పల్నాడు-జిల్లా. 47)పాలడుగు ఈశ్వరమ్మ, భర్త సుబ్బయ్య,R/o.ఒప్పిచెర్ల, కారెంపూడి-పోస్ట్ & మండలం, పల్నాడు-జిల్లా, 48)వల్లంకొండ సత్యనారాయణ, C/o.కజ్జం చిన ఆంజనేయులు, గాంధీ బొమ్మ సెంటర్ దగ్గర, కారెంపూడి-పోస్ట్&మండలం,పల్నాడు జిల్లా,49)ముచ్చర్ల పాపారావు,తండ్రి.రామలింగయ్య, నివాసం. చింతపల్లి, కారెంపూడి-మండలం, పల్నాడు-జిల్లా., 50)జక్కా శివరామ కృష్ణ, తండ్రి.వెంకటేశ్వర్లు, నివాసం. కారెంపూడి, కారెంపూడి-మండలం, పల్నాడు-జిల్లా.

సదరు పిటిషనర్ పైన పేర్కొన్న శ్రీ కోర్టు వారి ఎదుట I.P. పిటిషను దాఖలు చేయగాశ్రీ కోర్టు వారు జనరల్ నోటీసు నిమిత్తము పేపరు ప్రకటనకు ఆర్డరువేసియున్నారు. మీరు ఆక్షేపణలు తెలుపుకొనుటకు శ్రీ కోర్టువారు **ది.11-11-2024** తేదీకి వాయిదా వేసియున్నారు. కావున సదరు వాయిదా రోజు ఉ॥గం. **10-30**ని॥లకు మీరు స్వయంగా గాని, వకీలు ద్వారా గాని, హాజరయి మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల సదరు పై నెంబరు కేసును మీ పరోక్షమందు తీర్మానించబడును.

వాయిదా తేది: 11-11-2024.

కొంగర హరి సత్యనారాయణ, పిటీషనరు తరపు న్యాయవాది, గురజాల

సీసీ రోడ్డుకు ఎమ్మెల్యే భూమిపూజ

విశాలాంధ్ర-విజయపురిసౌత్ : మాచర్ల మండలం భైరవుని పాడు గ్రామంలో రూ.15 లక్షలతో నూతన సీసీ రోడ్డు నిర్మాణానికి మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి మంగళవారం భూమిపూజ నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో చేపట్టిన “పల్లె పండుగ” వారోత్సవాల సందర్భంగా గ్రామాల్లో నూతన రహదారుల నిర్మాణాలను చేపడుతున్నట్లు తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలోకి వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పంగులూరి పుల్లయ్య, మండల అధ్యక్షుడు నేరేటి వీరాస్వామి యాదవ్, జనసేన మండల అధ్యక్షుడు సాంబశివరావు, గుండాల శ్రీను, జల్లెల కొండలు, జింకల సైదులు, జింకల శ్రీనివాసరావు, లింగరాజు, జూనపాటి సాంబశివరావు, ఆలేటి రత్నం, దావీదు, బోయ గోపిరెడ్డి, మట్టారెడ్డి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

అబ్దుల్ కలాం జయంతి

విశాలాంధ్ర-తెనాలి: నవచైతన్య సంక్షేమ సంఘం జిల్లా కార్యాలయంలో మంగళవారం అబ్దుల్‌కలాం 93వ జయంతి జరిగింది. రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మేడిబోయిన గంగాయాదవ్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ వృత్తి రీత్యా శాస్త్రవేత్త అయిన అబ్దుల్‌కలాం తమిళనాడు రాష్ట్రంలో పేద కుటుంబంలో జన్మించి దేశ అత్యున్నత పదవి పొందిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర సెక్రటరీ జనరల్ మల్లంపల్లి భీష్మ పాములు, ప్రెసిడెంట్ తాడిబోయిన ప్రవీణ్‌కుమార్, నల్లగొర్ల గంగాదేవి, తాజుద్దీన్‌బాబా ట్రస్టీ బి.ప్రేమ్, శ్రీను, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

విశ్వవిఖ్యాత శాస్త్రవేత్త అబ్దుల్ కలాం

విశాలాంధ్ర-ఈపూరు : తమిళనాడులో ఒక నిరుపేద కుటుంబంలో జన్మించిన అబ్దుల్ కలాం భారత అణురంగంలో అత్యున్నత స్థాయికి చేరి అనేక సేవలు అందించిన గొప్ప శాస్త్రవేత్తని ఈపూరు గ్రంథాలయ అధికారి జి.శ్రీనివాసరావు అన్నారు. భారత మాజీరాష్ట్రపతి, భారతరత్న అవార్డు గ్రహీత ఏపీజే అబ్దుల్‌కలాం జయంతి వేడుకలు మండల కేంద్రమైన ఈపూరు గ్రంథాలయంలో మంగళవారం నిర్వహించారు. ముందుగా కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం గ్రంథాలయ అధికారి మాట్లాడుతూ ఏపీజే అబ్దుల్ కలాం విశ్వవిఖ్యాత శాస్త్రవేత్త అని, ఆయన మన దేశానికి క్షిపణి వ్యవస్థను అందించారని, ప్రపంచం గర్వించదగ్గ మేధావి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పాఠకులు, ప్రాథమిక పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-దాచేపల్లి: గ్రామీణ మండలంలోని కేసానపల్లి ఉన్నత పాఠశాలలో మంగళవారం మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి ఉపాధ్యాయులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన్ను ఆదర్శంగా తీసుకొని ఎదగాలని ప్రధానోపాధ్యాయులు చెట్టిపోగు ఏసురత్నం విద్యార్థులను కోరారు.

ఇళ్ల నిర్మాణాల లక్ష్యాలు అధిగమించేలా చర్యలు : కలెక్టర్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: జిల్లాలోని హౌసింగ్ లే అవుట్లలో ఇళ్ల నిర్మాణాలు ప్రతి వారం నిర్దేశించిన లక్ష్యాలు అధిగమించేలా హౌసింగ్ అధికారులను సమన్వయం చేసుకొని ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్లు ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి హౌసింగ్ ఇళ్ళ లే అవుట్లలో ఇళ్ల నిర్మాణం, అంగన్వాడీ కేంద్రాలలో అభివృద్ధి పనులు, ఉపాధి హామీ పథకం పనులపై మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హౌసింగ్ లే అవుట్లలో ఆశించిన స్థాయిలో ఇళ్ల నిర్మాణాల పురోగతి లేదని, గ్రామీణ ప్రాంతాల్లో ఎంపీడీవోలు, పట్టణ ప్రాంతాల్లో మున్సిపల్ కమిషనర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని హౌసింగ్ ఏఈలను సమన్వయం చేసుకొని సచివాలయంలోని ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఎమినిటీస్ సెక్రటరీల ద్వారా ప్రతిరోజు పర్యవేక్షించాలన్నారు. ఇళ్ల నిర్మాణాలకు అవసరమైన సిమెంట్, ఇనుము అందుబాటులో ఉందని, ఇసుక సైతం సంబంధిత లే అవుట్లోను అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. రూఫ్ లెవల్‌లో ఉన్న ఇళ్ళను లబ్ధిదారులు తక్షణమే పూర్తి చేసుకోనేలా నిరంతరం పర్యవేక్షించాలన్నారు. ఇళ్ల నిర్మాణాల స్టేజ్ అప్డేషన్ వేగవంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇళ్ల నిర్మాణాలకు ప్రతి వారం నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేయటంలో నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో మంజూరు చేసిన కిచెన్ గార్డెన్స్, టాయిలెట్లు రిపేర్లు, మంచినీటి సౌకర్యం, రెయిన్ వాటర్ హార్వేస్టింగ్ తదితర పనులను సంబంధిత ఇంజనీరింగ్ శాఖల ద్వారా వెంటనే ప్రారంభించేలా ఎంపీడీవోలు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. సమావేశంలో సమగ్ర శిక్ష ఏపీసీ విజయలక్ష్మీ, సీపీఓ శేషశ్రీ, హౌసింగ్ పీడీ జేవీఎస్ఆర్కేవీ ప్రసాద్, డ్వామా పీడీ వి శంకర్, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ పీడీ ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి సహకరించండి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని, గుంటూరు నగర మున్సిపల్ కమిషనర్ పులి శ్రీనివాసులుని ఎమ్మెల్యే గళ్ళ మాధవి కోరారు. మంగళవారం గుంటూరు మున్సిపల్ కార్పోరేషన్‌లో కమిషనర్‌ని కలిసి పశ్చిమ నియోజకవర్గ పరిధిలో చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాల ప్రతిపాదనలు, పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. వీటిలో ప్రధానంగా సంపత్ నగర్ ప్రధాన రహదారి విస్తరణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలనీ కోరారు. అలాగే సంఘ సంస్కర్తల విగ్రహాల ఏర్పాటు కోసం నియోజకవర్గంలో ఒక ఐలాండ్ ఏర్పాటు చేయాలన్నారు. నియోజకవర్గంలో అనేక చోట్ల వీధి దీపాలు వెలగటం లేదని వాటికి మరమ్మతులు చేయాలనీ, కొన్ని చోట్ల కొత్తవి ఏర్పాటు చేయాలన్నారు. గుజ్జనగుండ్లలోని నాయి బ్రహ్మణ కాలనీలో బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మానికి సహకరించాలన్నారు. కమిషనర్ సానుకులంగా స్పందించారు.

కలాం జయంతి

విశాలాంధ్ర-మంగళగిరి: ప్రపంచ గర్వించదగ్గ గొప్ప శాస్త్రజ్ఞుడు యువతకు మార్గ నిర్దేశకుడు జీవితాంతం దేశ ప్రతిష్ట కోసం తపించిన దేశభక్తుడు భారత మాజీ ప్రథమ పౌరుడు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అని నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ దొంతి రెడ్డి వేమారెడ్డి కొనియాడారు. మంగళవారం పట్టణంలోని నియోజకవర్గ కార్యాలయంలో అబ్దుల్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, ఆప్కో మాజీ చైర్మన్ చిల్లపల్లి మోహన్ రావు మంగళగిరి పట్టణ అధ్యక్షులు ఆకురాతి రాజేష్ పాల్గొన్నారు.

బహుజనులు రాజ్యాధికారం కోసం కృషి చేయాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : బహుజనులకు రాజ్యాధికారం అందించే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఒంగోలు రిమ్స్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ సుధాకర్ కోరారు. బౌద్ధ మతాన్ని విరివిగా ప్రచారం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదన్నారు. బహుజన మహాసేన మానవవాద హేతువాద వైజ్ఞానిక కేంద్రం ఆధ్వర్యంలో స్థానిక లాడ్జి సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద విజయదశమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బహుజన మహాసేన రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు చింతా రాంప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బౌద్ధ మతాన్ని స్వీకరించాలని, మూఢనమ్మకాలు నిర్మూలించేందుకు పోరాటం చేసి బహుజనులకు రాజ్యాధికారం అందించే దిశగా బుద్ధిని, మహాత్మ జ్యోతిరావు పూలే, కాన్షీరామ్, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆలోచన విధానాన్ని అందరికీ తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన మహాసేన రాష్ట్ర అధ్యక్షులు వర్ధన్ యాదవ్, నీలాంబరం, జయరాజు, ముత్తయ్య, చిన్నం డేవిడ్ విలియమ్స్, అశోక్, బత్తుల వీరాస్వామి, పాలిపోవు జాన్సన్, మాతంగి సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

అబ్దుల్ కలాం జీవితం ఆదర్శనీయం

విశాలాంధ్ర-తుళ్లూరు: మాజీ రాష్ట్రపతి, భారతరత్న, మిస్సైల్ మ్యాన్ డాక్టర్ అబ్దుల్ కలాం జీవితం ఆదర్శనీయమని రాయపూడిలోని మండల పరిషత్ ప్రాథమిక ఉర్దూ పాఠశాల హెచ్ఎం మహ్మద్ ఖాసీం శ్లాఘించారు. పాఠశాలలో మంగళవారం అబ్దుల్ కలాం జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ సంకల్పం ఉంటే ఎంతటి ఉన్నత శిఖరాల నైనా చేరగలమనే సందేశాన్ని యువతకు అబ్దుల్ కలాం అందించారని శ్లాఘించారు. అబ్దుల్ కలాం రాసిన పుస్తకాలను విద్యార్థులకు అందజేశారు. తొలుత కలాం చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అబ్దుల్ కలాంకు సంఘాల నాయకులు నివాళి

విశాలాంధ్ర-చిలకలూరిపేట : విద్యావేత్తగా, రాష్ట్రపతిగా అబ్దుల్ కలాం దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని నాయకులు అభివర్ణించారు. మంగళవారం పట్టణంలోని రైతు బజార్ ఎదురుగా ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలు సంఘాల నాయకులు మాట్లాడుతూ కలలు కనండి.. వాటిని సాకారం చేసుకోండి అంటూ యువతలో స్ఫూర్తిని నింపిన మిస్సైల్ మ్యాన్ అని కొనియాడారు. ఒక మారుమూల గ్రామంలో జన్మించి, దేశ ప్రథమ పౌరుడి స్థాయికి ఆయన ఎదిగిన తీరు అందరికీ ఆదర్శనీయమని, అబ్దుల్ కలాం జయంతికి మనస్ఫూర్తిగా నివాళ్ళు అర్పించటం అదృష్టంగా భావిస్తున్నామని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు శ్రీను నాయక్, బి.చిన్న నాయక్, పాలపర్తి శ్రీనివాసరావు, కొండ్రముట్ల నాగేశ్వరరావు, బి.రాంబాబు నాయక్, సలికినిడి నాగరాజు, ఎం.వెంకటేష్ నాయక్, పుట్టా వెంకట బుల్లోడు, భూపని వెంకట్, పోతనబోయిన శంకర్, కాకాని రోశయ్య, కంచర్ల శ్రీనివాసరావు, కె.వాగ్యా నాయక్, రాచపూడి వెంకట్, కుంభ నాగేశ్వరరావుతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలు అందించాలి : డిప్యూటీ డీఎంహెచ్‌వో

విశాలాంధ్ర-శావల్యాపురం: ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో దోమల ద్వారా విష జ్వరాలు ప్రబలే అవకాశం ఉన్నందున సిబ్బంది అప్రమత్తంగా ఉండి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని డిప్యూటీ డిఎంహెచ్ఓ మక్కెన పద్మావతి అన్నారు. మండలంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిప్యూటీ డిఎంహెచ్ఓ మక్కెన పద్మావతి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలో పేషెంట్లకు అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది హాజరు, మందుల నిల్వలు, ల్యాబ్, ఎఎన్ఎంల పనితీరు, గర్భిణులు, బాలింతల నమోదు రికార్డులను పరిశీలించారు. డిఎంహెచ్ఓ మక్కెన పద్మావతి మాట్లాడుతూ డీఎంహెచ్ఓ మాట్లాడుతూ వైద్యసిబ్బంది నిత్యం అందుబాటులో ఉండి గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వ్యాధులు ప్రబలకుండా గ్రామాల్లో ప్రత్యేక వైద్యశిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రభుత్వం అప్పగించిన లక్ష్యాలను సిబ్బంది సకాలంలో పూర్తిచేయాలని, అలసత్వం వహిస్తే వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వైద్యాధికారులు మాన్యం రాధాకృష్ణ, రావిపూడి రమ్య, సూపర్వైజర్ ఉమాదేవి, స్టాఫ్ నర్సులు ప్రమీల, ధనలక్ష్మి, ఎంఎల్ హెచ్పిలు, ఎఎన్ఎంలు ఉన్నారు.

గోతులమయంగా రహదారి

విశాలాంధ్ర-తాడికొండ: పొన్నెకల్లు-దామరపల్లి గ్రామాల మధ్య ఉన్న ప్రధాన రహదారి గోతుల మయంగా మారింది. సంవత్సరాలు తరబడి రహదారి అద్వాన స్థితిలో ఉన్న పట్టించుకున్ననాథుడే కరువయ్యాడు. పేరేచర్ల పరిసర ప్రాంతాల నుండి నిత్యం మెటల్ కంకర్ గ్రావెల్ లారీలు తాడికొండ రాజధాని అమరావతి వైపు వస్తున్నాయి. నిత్యం వాహనాల రద్దీ పెరగటంతో రహదారి అద్వాన్ స్థితికి చేరింది. పొన్నెకల్లు వైపు నుండి ప్రతిరోజు అనేక వాహనాలు గుంటూరు చేరుతున్నాయి. రహదారి అద్వాని స్థితికి చేరటంతో నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఇంత జరుగుతున్న ప్రభుత్వ అధికారులు పట్టించుకున్న పాపాన పోవటం లేదు. అధికారులు ఇప్పటికైనా స్పందించి గోతులమయంగా ఉన్న రహదారిని బాగు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

నేషనల్ లెవెల్ కరాటే పోటీలో
కొమ్మారెడ్డి విద్యార్థుల ఘనవిజయం

విశాలాంధ్ర-బంటుమిల్లి :- నేషనల్ లెవెల్ కరాటే చాంపియన్ షిప్ పోటీలో స్థానిక కొమ్మారెడ్డి టాలెంట్ హైస్కూల్ విద్యార్థులు ప్రథమ స్థానాన్ని సాధించడంపై పాఠశాల డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ మంగళవారం పాత్రికేయ ముఖంగా తెలియపరుస్తూ ఆనందం వ్యక్తం చేశారు .ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ ఆల్ ఇండియా మవాతిక షిటోరియో ఓపెన్ కరాటే చాంపియన్ షిప్ - 2024 పోటీలను ఈ నెల 6 వ తేదిన ఇంటిగ్రెల్ కోచ్ ఫ్యాక్టరీ హయ్యర్ సెకెండరీ స్కూల్ ఇండోర్ స్టేడియం ,అన్నా నగర్ ,చెన్నై నందు మవాతిక షిటోరియో కరాటే చాంపియన్ షిప్ పోటీలను ఆల్ ఇండియా మవాతిక షిటోరియో ఓపెన్ కరాటే చాంపియన్ షిప్ - 2024 పోటీలను నిర్వహించారన్నారు .ఆ పోటీలలో వివిధ రాష్ట్రాల నుండి దాదాపు 500 మంది విద్యార్థులు పాల్గొనగా అందులో స్థానిక కొమ్మారెడ్డి టాలెంట్ హైస్కూల్ విద్యార్థులైన టి లాస్య (10 వ తరగతి) 14 సం ,,కట విభాగంలో ప్రథమ స్థానం ,పి యోక్షిత (5వ తరగతి) 10 సం ,,కట విభాగంలో ప్రథమ స్థానం, ఎ విష్ణు శ్రీ (6వ తరగతి) 11 సం వత్సరాలు కట విభాగంలో తృతీయ స్థానం ,కె హర్షిణి (4 వ తరగతి) 9 సం ,,కట విభాగంలో తృతీయ స్థానం,కె నోహిత్ వైష్ణవ్ (3వ తరగతి) 8 సం ,, కట విభాగంలో తృతీయ స్థానం సాధించి పుట్టిన ఊరికి ,చదివిన పాఠశాల కు ఆల్ ఇండియా లెవెల్ ల్లో మంచి గుర్తింపుని తెచ్చారన్నారు. ఇంతటి ఘనవిజయానికి కారకులైన కరాటే కోచ్ ఎస్ వెంకటేశ్వరరావుని, విజయం సాదించిన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ ,పాఠశాల కరస్పాండెంట్ కె ఎస్ వి జి శోభ, ప్రధానోపాధ్యాయులు ఎన్ శ్రీనివాసరావు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు అబినందనలు తెలుపుతు హర్షం వ్యక్తం చేశారు.

విక్కీ కౌశల్, రష్మిక మందన్నలతో బిర్లా ఓపస్ పెయింట్స్ తాజా క్యాంపెయిన్

విశాలాంధ్ర -విజయవాడ (వన్ టౌన్): ఏడాది ప్రారంభంలో డెకరేటివ్ పెయింట్స్ రంగంలోకి ప్రవేశించిన అనంతరం, ఆదిత్య బిర్లా గ్రూప్ గ్రాసిమ్ ఇండస్ట్రీస్‌లో భాగమైన బిర్లా ఓపస్ పెయింట్స్ ఇప్పుడు తన తాజా క్యాంపెయిన్ 'నయే జమానే కా నయా పెయింట్' అంటే 'కొత్త యుగానికి కొత్త పెయింట్'ను ప్రారంభించింది. లియో బర్నెట్ ఇండియా రూపొందించిన ఈ చిత్రంలో భారతీయులు అత్యంత ఇష్టపడే ఇద్దరు నటులు విక్కీ కౌశల్, రష్మిక మందన్న, బ్రాండ్ అంబాసిడర్‌లుగా తన ప్రత్యేక, విలక్షణమైన లక్షణాలు, నాణ్యత గురించి ఈ ప్రచారంలో మాట్లాడతారు. అలాగే నీనా గుప్తా, సౌరభ్ శుక్లా వంటి అనుభవజ్ఞులైన, బహుముఖ నటులు ఇందులో ఉన్నారు.

ఇసుజు మోటార్స్ ఇండియా నుంచి డి-మ్యాక్స్ అంబులెన్స్

విశాలాంధ్ర -విజయవాడ (వన్ టౌన్): పూర్తిగా ఏఐఎస్-125 టైప్ సి అంబులెన్స్ నిర్దేశనలతో నిర్మించబడిన ఇసుజు డి-మ్యాక్స్ అంబులెన్స్ ప్రారంభాన్ని ఇసుజు మోటార్స్ ఇండియా ప్రకటించింది. ఈ మార్గదర్శకమైన అంబులెన్స్ అత్యవసర వైద్య సంరక్షణ సేవలలో ఒక కొత్త ప్రామాణికాన్ని ఏర్పరుస్తూ, రోగుల రవాణాలో అసమానమైన విశ్వసనీయత, భద్రత, సౌకర్యాన్ని అందించే వేగవంతమైన స్పందనను అందించుటకు తయారు చేయ బడింది. ఇసుజు యొక్క నిరూపిత సాంకేతికత, ఆరోగ్య సంరక్షణ అందించే వారికి అవగాహనతో కొత్త ఇసుజు డి-మ్యాక్స్ అంబులెన్స్ రూపొందిం బడింది. ఇది దేశంలో 'బేసిక్ లైఫ్ సపోర్ట్' అంబులెన్సులలో ఒక కొత్త యుగాన్ని ప్రారంభించే 14 'బెస్ట్-ఇన్-క్లాస్' లక్షణాలతో వస్తోందని ఇసుజు మోటార్స్ ఇండియా డెప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ తోరు కిషిమోటో పేర్కొన్నారు.

సమ్భవ్ హ్యాకథాన్2024ను ప్రారంభించిన అమెజాన్

విశాలాంధ్ర -విజయవాడ (వన్ టౌన్): ఈ-కామర్స్‌లో భారతీయ చిన్న, మధ్యస్థ వ్యాపారాల కోసం నెక్స్ట్ జెన్ టెక్, ఏఐ శక్తితో కూడిన ఆవిష్కరణలను రూపొందించడానికి సమ్భవ్ హ్యాకథాన్ 2024ను ప్రారంభించినట్లు అమెజాన్ ఇండియా ప్రకటించింది. ఈ హ్యాకథాన్ భారతదేశంలో జరిగే సంస్థ యొక్క ప్రధాన వార్షిక శిఖరాగ్ర సదస్సు యొక్క ఐదవ ఎడిషన్ అయిన అమెజాన్ సమ్భవ్ 2024కి లీడ్ అప్‌లో భాగంగా ఉంది. భారతదేశం యొక్క డిజిటల్ ఆర్థిక వ్యవస్థ వృద్ధికి దోహదపడేందుకు భారతదేశం అంతటా ఆవిష్కర్తలను ఆహ్వానిస్తుంది. దీని కోసం స్టార్టప్ ఇండియా, డీపీఐఐటీ, నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ (ఎన్ఐఎఫ్) ఇండియా, ఎన్ఐఎఫ్ ఇంక్యుబేషన్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ కౌన్సిల్ తో అమెజాన్ భాగస్వామ్యం కుదుర్చుకుంది.

ఇండియా మొబైల్ కాంగ్రెస్ 2024లో ప్రదర్శిస్తున్న వి

విశాలాంధ్ర -విజయవాడ (వన్ టౌన్): పరిశ్రమలు రోజువారీ అనుభవాలను సరికొత్తగా తీర్చిదిద్దేందుకు 5జీ, ఐవోటీ వంటి అధునాతన సాంకేతికతలను తాము అందుబాటులోకి తెస్తున్న తీరుతెన్నులను ఇండియా మొబైల్ కాంగ్రెస్ (ఐఎంసీ) 2024 తొలి రోజున టెలికం దిగ్గజం వి ప్రదర్శిం చింది. "ది ఫ్యూచర్ ఈజ్ నౌ" నినాదం ఈ ఏడాది ఐఎంసీ థీమ్‌గా ఉంది. నేటి సవాళ్లను పరిష్కరించేందుకు, తక్షణ ప్రభావం చూపేందుకు ఉపయోగపడే టెక్నాలజీ ఆధారిత సొల్యూషన్స్‌ను అందించడంపై వి కి గల నిబద్ధతను ఇది ప్రతిబింబిస్తుంది. వ్యాపారాలు, ప్రజల జీవనాల్లో, పని విధానాల్లో, కనెక్ట్ అయ్యే విధానాల్లో అధునాతన టెక్నాలజీలతో తాము ఏ విధంగా పరివర్తన తెస్తున్నామనేది వి తమ 'ఫ్యూచర్ ఈజ్ లైవ్' థీమ్ ద్వారా వి ప్రదర్శిస్తోంది.

బచ్చు కృష్ణ కుమారికి సన్మానం

విశాలాంధ్ర-అవనిగడ్డ : ఏరియా ప్రభుత్వ వైద్యశాల కమిటీ సభ్యులుగా నియమితులైన జనసేన పార్టీ వీర మహిళా బచ్చు కృష్ణకుమారిని కృష్ణాజిల్లా జనసేన పార్టీ కార్యదర్శులు సత్కరించారు. అవనిగడ్డలోని కృష్ణకుమారి నివాసంలో ఆమెను కలుసుకుని అభినందనలు తెలిపారు. జనసేన పార్టీలో వీర మహిళలకు ఎప్పుడు కూడా అత్యంత ప్రాధాన్యతను జనసేన పార్టీ అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇస్తారని, అదే రీతిలో అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ వీర మహిళలకు ప్రాధాన్యత ఇస్తున్నారని జిల్లా కార్యదర్శులు కొండవీటి సునీత, గాజుల శంకర్రావు అన్నారు. అవనిగడ్డ మండల పార్టీ ఉపాధ్యక్షులు బొప్పన పృథ్వి, వీర మహిళ, రామకోటి పురం ఆరో వార్డ్ మెంబర్ మత్తి శివ పార్వతి లు కృష్ణ కుమారి ని సన్మానించారు.

ఈ-క్రాప్ లో పంట నమోదు చేసిన రైతుల జాబితా ప్రదర్శన

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: పంటలు సాగుచేస్తున్న రైతుల వివరాలను రైతు సేవా కేంద్రాల్లో నోటీసు బోర్డుల్లో సోమవారం ఉంచామని మండల వ్యవసాయ అధికారి ఎల్. సునీల్ తెలిపారు. మండలంలో 2024 ఖరీఫ్ పంట కాలంలో 17 రైతు సేవా కేంద్రాల పరిధిలో 22102 ఎకరాల్లో సాగు చేస్తున్న పంటలు, రైతుల వివరాలను ఈ క్రాప్ నమోదు చేసినట్లు చెప్పారు. రైతు సేవా కేంద్రాల పరిధిలో సాగు చేసిన పంటలు, రైతుల సమాచారం ముసాయిదా జాబితాను ఆయా రైతు సేవా కేంద్రాల్లో నోటీసు బోర్డుల్లో ప్రదర్శించినట్లు చెప్పారు. ఈ జాబితాలపై అభ్యంతరాలు ఉంటే ఈ నెల 16 లోపు రైతులు అర్జీ రూపంలో అధికారులకు తెలపాలన్నారు. ఆయా సమస్యలను పరిశీలించిన అనంతరం 18వ తేదీ తుది జాబితా విడుదల చేస్తామన్నారు. తుది జాబితా ఆధారంగా రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణ జరుగుతుందని ఏవో సునీల్ తెలియజేశారు.

గుడ్లవల్లేరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: మంగళవారం ప్రపంచ విద్యార్థి దినోత్సవం సందర్భంగా గుడ్లవల్లేరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గుడ్లవల్లేరు -2 ఎంపీపీ స్కూల్ విద్యార్థులకు నోటు పుస్తకాలు మరియు పెన్సిల్స్ పంపిణీ చేయడం జరిగిందని గుడ్లవల్లేరు లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు నిమ్మగడ్డ శశికళ తెలిపారు. అనంతరం గ్లోబల్ వాషింగ్ డే ను పురస్కరించుకుని గుడ్లవల్లేరు అంగన్వాడీ కేంద్రాలలోని విద్యార్థులకు పరిశుభ్రత గురించి అవగాహన కల్పించి 60 మంది విద్యార్థులకు సోప్ లు, బిస్కెట్లు పంచి పెట్టడం జరిగిందని ఆవిడ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు ఎం. పెరుమాళ్ళు, కె. నవాబు, వైటీసీ ప్రసాద్, ఎస్. పరంధామయ్య, జె. మోహనరావు, సీహెచ్ బాలాజీ పాల్గొన్నారు.

వరద బాధితులకు నిత్యావసరాలు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): విజయవాడ వరద బాధితులకు ఇన్ఫోసిస్ ఫౌండేషన్ సహకారంతో సుజనా ఫౌండేషన్ మరియు రామకృష్ణ ఆశ్రమం ఆధ్వర్యంలో మంగళవారం విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఎన్డీఏ కార్యాలయం వద్ద 3 వేల మందికి నిత్యావసర సరుకుల కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు సత్యకుమార్ మాట్లాడుతూ విజయవాడలో కురిసిన భారీవరదలకు బుడమేరు కట్ట తెగిన కారణంగా విజయవాడలో లక్షల మంది ప్రజలు 10 రోజులపాటు అనేక ఇబ్బందులు గురయ్యారన్నారు. ఆ సందర్భంలో రామకృష్ణ సేవాశ్రమ అధ్యక్షులు జపానంద స్వామిజి ఇన్ ఫోసిస్ వారి సహకారంతో వేలాది మంది వరద బాధితులకు నిత్యవసర సరుకుల కిట్లను పంపిణీ చేయడం జరిగిందని వారి సేవలకు ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే సుజనా ఫౌండేషన్ ఆధ్వర్యంలో విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో లక్షల మందికి భోజనాలు,నిత్యవసర సరుకులు,మంచినీరు,అత్యవసర వైద్యసేవా కిట్లను ఇంటింటికి పంచి వరద బాధితులకు సేవలు అందించారని గుర్తు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు 12 రోజుల పాటు ఇంటికి వెళ్ళకుండా బస్సులో నిద్రించి,ఆఫీసులో వుండి వరద బాధితులకు సేవ చేసారని,అలాగే కేంద్ర ప్రభుత్వం కూడా ఎన్డీఆర్ బృందాలను పంపడం,సైనికులను,హెలికాప్టర్లను పంపడం,తక్షణ వరదసహాయక నిధిని అందించడం జరిగిందన్నారు. జగన్మోహన్‌రెడ్డి జైల్లో ఉన్న ముద్దాయిలను కలుస్తారని, వరద బాధితులకు కోటి రూపాయలు ప్రకటించి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. ఆర్భాటలకు ప్రచారం కోసం మాత్రమే వరద బాధితులను పరామర్శించి ఫోటోలు దిగ్గి వెళ్లిపోయారన్నారు. రామకృష్ణ సేవాశ్రమ అధ్యక్షులు జపానంద స్వామిజీ మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవా అని, ఇన్ఫోసిస్ సహకారంతో దేశ వ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్ఫోసిస్ వైస్ ఛాన్సలర్ వెంకటేశ్వర్లు, బీజేపీ కిసాన్ మోర్చా అధ్యక్షులు చిగురుపాటి కుమార స్వామి, బీజేపీ మైనారిటీ మోర్చ అధ్యక్షులు షేక్. బాజీ, సీనియర్ నాయకులు వసతాల సురేష్ తదితరులు పాల్గొన్నారు.